



తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం \ ప్రజల కోసం

## స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 | పేజీలు : 20




# కేబినెట్‌లో చోటు దక్కేదెవరికి?

- ఒక్క జిల్లా 5 మంది ఆశావహులు!
- ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ?
- ఎమ్మెల్యేల్లో ఎవరి లెక్కలు వారివి?
- ఎవరి సమీకరణలు వారివి!
- ఎస్సీ (మాదిగ) కోటాలో ప్రాతినిధ్యం కోసం డిమాండ్!
- బీసీ(యాదవ)కోటాలో చోటు కోసం ప్రయత్నాలు.
- ఎస్టీ కోటాలో లంబాడాలకు అవకాశం కోసం డిమాండ్!

చెన్నూరి అన్వేషి
ప్రత్యేక ప్రతినిధి ప్రజాజ్యోతి

ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయి. దసరాపండుగలోపే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశాలు ఉన్నాయన్న సమాచారంతో జిల్లా ఎమ్మెల్యేలు ఎవరి ప్రయత్నాల్ని వారు ముమ్మరం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ లో ఇప్పటికే జిల్లా నుంచి సాగునీటి శాఖా మంత్రిగా ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి(హుజూరునగర్ ),ఆర్అండ్ బీ శాఖమంత్రిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్లగొండ)ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచీ మంత్రి వర్గంలో చోటుకోసం కాచుక్కూర్చున్న వారిలో ప్రథముడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తాజా మరికొందరి పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2023 జరిగిన ఎన్నికల్లో 11 చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విజయం సాధించారు. ఒక్క సూర్యాపేటలో మాత్రమే బీఆర్ఎస్ నెగ్గింది. కాగా, పదకొండు మంది ఎమ్మెల్యేలకు గాను ఇప్పటికే ఇదరు - మిగతా2లో



# ఆగని బుల్డోజర్ సెగలు

- డిప్యుటేషన్‌పై వివిధ విభాగాల్లోని సిబ్బందిని హైడ్రాకు అటాక్ చేస్తూ ఉత్తర్వులు
- తిరుగులేని బాణంలా దూసుకెళ్తోన్న హైడ్రా..
- చెరువులు, నాలాలపై కబ్జాల కబ్జాల తొలగింపుకు సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాకు ఫుల్ పవర్స్

హైదరాబాద్

అక్రమార్కులను హడలెత్తిస్తోన్న హైడ్రా, ఇప్పుడు సూపర్ పవర్. ఇప్పటికే తెలంగాణ కేబినెట్ హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది.. మిషన్ మూసీ ప్రక్షాళనలో హైడ్రాకు ఫుల్ పవర్స్ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. తాజాగా హైడ్రాలో కొత్తగా 169 సిబ్బందిని కేటాయించారు. డిప్యుటేషన్‌పై వివిధ విభాగాల్లోని సిబ్బందిని హైడ్రాకు అటాక్ చేస్తూ ఉత్తర్వులు జారీ - మిగతా2లో

# కేబినెట్‌లో చోటు దక్కేదెవరికి?

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్నారు. అంటే ఇంకా ఏడుగురు ఎమ్మెల్యేలు మిగిలి ఉండగా, వీరిలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్ శాసన సభలో ప్రభుత్వ విప్ పదవిలో ఉన్నారు.

కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి శాసన సభలో అంచనాల కమిటీ (ఎస్టిమేట్స్ కమిటీ)కి చైర్మన్ గా ఇటీవలే నియమితులయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు పొందిన వారు నలుగురు ఉన్నట్లు లెక్క. వీరు కాకుండా ఇంకా మందుల సామేలు (తుంగతుర్తి), వేముల వీరేశం (నకిరేకల్), బత్తుల లక్ష్మారెడ్డి (మిర్యాలగూడ), కుందూరు జైవీర్ రెడ్డి (నాగార్జున సాగర్), బాలూ నాయక్ (దేవరకొండ), కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మునుగోడు), కుంభం అనిల్ కుమార్ రెడ్డి (భువనగిరి) ఉన్నారు.

రాష్ట్ర మంత్రివర్గంలో సీఎం సహా 18 మందికి అవకాశం ఉండగా, మరో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పాటై తొమ్మిది నెలలు గడిచిపోయాక ఆ ఆరు ఖాళీలను భర్తీ చేసేందుకు కసరత్తు జరుగుతోందని, దసరా లోగా మంత్రి వర్గ విస్తరణ ఉంటుందన్న సమాచారంతో జిల్లాలోని అయిదుగురు ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

ఎమ్మెల్యేల్లో ఎవరి లెక్కలు వారివి?

ఎవరి సమీకరణలు వారివి!

మంత్రి వర్గంలో అవకాశం కోసం ప్రయత్నిస్తున్న ఎమ్మెల్యేలకు ఎవరి లెక్కలు వారికి ఉన్నాయి. 2023 ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి వెనక్కి వచ్చి తిరిగి కాంగ్రెస్ లో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రి పదవి ఇస్తామన్న హామీ మేరకే ఆయన కాంగ్రెస్ లో చేరారని ఆయన దగ్గరి అనుచర నాయకులు చెబుతున్నారు. కానీ, ఒకే కుటుంబం నుంచి ఇద్దరి మంత్రి పదవులు దక్కుతాయా? అన్న ప్రశ్నలూ ఉన్నాయి.

కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికే మంత్రి వర్గంలో ఉన్నందున రాజగోపాల్ రెడ్డికి అవకాశం లభిస్తుందా లేదా? అన్నది ప్రశ్నార్ధకంగానే కనిపిస్తున్నా, రాజగోపాల్ రెడ్డి తనకు ఢిల్లీలో ఏఐసీసీ స్థాయిలో ఉన్న పరిచయాలతో గట్టిగానే ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు.

### ఎస్సీ (మాదిగ) కోటాలోప్రాతినిధ్యం కోసం డిమాండ్!

రాష్ట్ర మంత్రి వర్గంలో డిప్యూటీ సీఎంగా ఉన్న మల్లు భట్టు విక్రమార్క ఎస్సీ వర్గానికే చెందిన వారైనా ఆయన మాల కులానికి చెందిన వారు. అదే మాదిరిగా ఆరోగ్య శాఖా మంత్రిగా ఉన్నదామోదరం రాజనర్సింహ ఎస్సీ వర్గానికే చెందిన ఆయన ఉప కులం వేరు. దీంతో ఎస్సీ మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితోపాటు బీజేపీ నుంచే తిరిగి కాంగ్రెస్ గూటికి చేరిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామికి కూడా మంత్రి పదవి హామీ ఉన్నట్లు చెబుతున్నారు. కానీ, ఆయన కూడా ఎస్సీ మాల కులానికి చెందిన వారు కావడంతో మాదిగలకే అవకాశం ఎక్కువగా ఉంటుందున్న సమీకరణల నేపథ్యంలో వేముల వీరేశం, మందుల సామేలు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం.

బీసీ(యాదవ)కోటాలో చోటు కోసం ప్రయత్నాలు.

తెలంగాణలో బీసీల్లో ప్రధానమైన కులాల్లో యాదవ ఒకటి. మంత్రి వర్గంలో బీసీ (గౌడ్) లనుంచి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నా మరో మేజర్ క్యాస్ట్ అయిన యాదవుల నుంచి ప్రాతినిధ్యం లేకపోవడంతో, ప్రభుత్వ విప్ గా ఉన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్ తనకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని అధిష్టానం వద్ద ప్రయత్నాలు మొదలు పెట్టారు.

ఎస్టీ కోటాలో లంబాడాలకు అవకాశం కోసం డిమాండ్!

ఎస్టీ కోటాలో ఇప్పటికే ములుగు ఎమ్మెల్యే ధనసని అనసూయ అలియాస్ సీతక్క మంత్రిగా ఉన్నారు. అయితే, ఆమె ఎస్టీ ఆదివాసీ కావడంతో ఎస్టీ లంబాడ (మైదాన ప్రాంత గిరిజనులు)లకు అవకాశం కల్పించాలన్న డిమాండ్ ఉంది. దీంతో కాంగ్రెస్ లో సీనియర్ గా ఉన్న(గతంలో ఒకసారి ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన ) దేవరకొండ ఎమ్మెల్యే బాలూ నాయక్ మంత్రి పదవి ప్రయత్నాల్లో ఉన్నారు.

# ఆగని బుల్డోజర్ సెగలు

-మొదటిపేజీ తరువాయి

చేసింది తెలంగాణ ప్రభుత్వం. నలుగురు అదనపు కమిషనర్లు, ఐదుగురు డీసీపీలు, 16 మంది ఇన్‌స్పెక్టర్లు, 16 మంది ఎస్సైలు, 60 మంది కానిస్టేబుళ్లు, 12 మంది స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, 10 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు సహా సైంటిస్ట్, తహసీల్దార్లు, సర్వేయర్ ,ఫారెస్ట్ ఆఫీసర్‌తో హైడ్రా మరింత బలోపేతమైంది. తిరుగులేని బాణంలా దూసుకెళ్తోన్న హైడ్రా.. ఇప్పుడు మరింత బలోపేతం అవుతుంది. చెరువులు, నాలాలపై కబ్జాల కబ్జాల తొలగింపుకు సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాకు ఫుల్ పవర్స్ ఇచ్చారు. అయితే, ఆక్రమణలను తొలగించడం మంచిదే.. కానీ సంపన్నుల విషయంలో ఒకలా.. నిరుపేదల విషయంలా మరోలా వ్యవహరిస్తున్నారని కన్నెర్ర చేస్తున్నాయి విపక్షాలు. హైడ్రా పేరుతో హైడ్రామాలు చేస్తున్నారన్నారని ఆరోపించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బాధితులకు బీఆర్ఎస్ అండగా వుంటుందన్నారు. అవసరమైతే బుల్డోజర్‌కు అడ్డుగా తాము నిలబడుతామన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా లీగల్ ఎయిడ్ అందిస్తామన్నారు. హైడ్రా ముసుగులో పేదలపై దుర్మార్గపు చర్యలను ఆపాలన్నారు బీజేపీ నేత, ఎంపీ ఈటల రాజేందర్. లేదంటే ఉద్యమం తరహాలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ సర్కారు తప్పుల చిట్టాను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఈటల చెప్పారు. హైడ్రా యాక్టివిటీ హద్దుల్లో ఉండాలంటున్నాయి విపక్షాలు .పర్యావరణ పరిరక్షణే లక్ష్యం.. చెరువులు, నాలాలపై కబ్జాలను తొలగించడమే మార్గం అంటూ హైడ్రాను మరింత స్ట్రెంథెన్ చేస్తోంది సర్కార్. సవాళ్లు –ప్రతిసవాళ్లతో బుల్డోజర్ పాలిటిక్స్ మరింతగా హీటెక్కుతున్నాయి.




### మూసి ప్రాంతాల్లో సర్వే

మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన ప్రాంతాలను రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో 16 బృందాలు సర్వే చేస్తున్నాయి. రంగారెడ్డి జిల్లాలో నాలుగు బృందాలు .. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 5 బృందాలు పర్యటిస్తున్నాయి. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న బఫర్ జోన్‌లో సర్వే కొనసాగుతుంది. గోల్కొండ మండల పరిధిలోని ఇబ్రహీంబాగ్, ఆశ్రమ్‌నగర్‌లో కొలతలు తీసుకున్నారు. అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు వాటికి మార్క్ చేస్తున్నారు. మార్క్ చేసిన నిర్మాణాలను త్వరలో కూల్చివేస్తామంటున్నారు అధికారులు. పాతబస్తీ పరిధిలోని చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు తనిఖీ చేశారు. ఆక్రమణలను గుర్తించి కూల్చివేసే నిర్మాణాలకు మార్క్ చేస్తోన్నారు. సాయంత్రం వరకు సర్వే కొనసాగనుంది. సర్వే కోసం వచ్చిన అధికారులను స్థానికులు అడ్డుకుంటున్నారు. అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగుతున్నారు. తామంతా పేదవాళ్లమని.. ఇప్పటికిప్పుడు నివాసాలు కూల్చేస్తే ఎక్కడికి వెళ్లి బతకాలని ప్రశ్నిస్తున్నారు. తమకు ప్రత్యామ్నాయం చూపేవరకు ఇళ్లను కూల్చొద్దని వేడుకుంటున్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**
పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి రైతు మార్కెట్ వరకు బిక్షాటన కార్యక్రమాన్ని పట్టణ కమిటీ అద్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట డివిజన్ అధ్యక్షుడు చేప్యాల సంతోష్, పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను లు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం వహించింది అని నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధంగా వ్యవహరిస్తుంది అని విమర్శించారు వెంటనే స్కాలర్ షిప్ విడుదల చేయకుండా జాప్యం చేస్తే జిల్లా కలెక్టరేట్ ల ముందు దీక్షలకు కూర్చుంటమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు షారుక్, సంతోష్,అజయ్ వరుణ్ నవదీప్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## పి ఎ సి ఎస్ ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి పై దాడి




**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):**
మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి పై అదే సంఘానికి చెందిన ఓ డైరెక్టర్ అతడి అనుచరులు దాడి చేశారని స్థానికులు తెలిపారు. పి ఏ సి ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఛైర్మన్ డైరెక్టర్ లు పాల్గొన్నారు. సీఈవో బాధ్యత విషయంలో ఛైర్మన్ కు డైరెక్టర్ కు మాటా మాట పెరగగా ఓ డైరెక్టర్ ఛైర్మన్ పై దాడి చేయగా అతనికి గాయాలయ్యాయి. అనంతరం టేక్మాల్ పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు కేసు పెట్టుకున్నారు.

## భూ పోరాటం నుండి సాయుధ పోరాటం వరకు పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ

**తొగుట సెప్టెంబర్26 (ప్రజా జ్యోతి ):**
భూ పోరాటం మొదలుకొని సాయుధ పోరాటం వరకు గడిల దొరలను ఎదిరించి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం సభ్యులు అన్నారు. గురువారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల నివలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. నాటి కాలంలోనే, తన హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసి న ప్రజాస్వామికవాది, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు స్ఫూర్తి నిచ్చిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె పోరాటాలు,చరిత్రలో ప్రతి గడపకూ చేరాలన్నారు. మనమంతా ఆమె బాటలో నడవడమే ఆమెకు సరైన నివాళన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి ఎదిరించిన విరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ తేగువ నేటి తరానికి స్ఫూర్తి నిస్తుందన్నారు. మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు.నిజాం నిరంకుశ పాలనకు ఎదురు నిలిచి పేదల పక్షాన నిలిచిన వీర వనిత ఐలమ్మ అని అభిప్రాయం వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలకు అండ గా



నిలిచిందన్నారు. కాంగ్రెస్ నాయకులు పంది రాజు, వోలపు నారా యణ లు చాకలి ఐలమ్మ స్ఫూర్తి తెలంగాణ సాధ నలోనూ అనంతర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి ఉన్నదని తెలిపారు. భూస్వాములను, జమీందారులను, పెత్తందారులను ఎదురొడ్డి సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్య శాలి, వీరనారి చిట్యాల(చాకలి) ఐలమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు జూపల్లి బాలయ్య, రుద్రారం లచ్చయ్య, జూపల్లి నారాయణ, నర్సింలు, జహంగీర్, సతీష్, బాల్ రాజు, రజక మహిళలు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీ ల నాయకులు, కార్యకర్తలు, యువకులు తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 129 వ జయంతి

**-కుల్కచర్ల మండల రజక సంఘం ఆధ్వర్యంలో..**

**పరిగి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక, బహుజన బిడ్డ, (చాకలి చిట్యాల ఐలమ్మ 129 వ జయంతిని కుల్కచర్ల మండల రజక సంఘం మండల అధ్యక్షులు అధ్యక్షులు టి రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి, గర్ల్స్ హైస్కూల్ బాయ్స్ హై స్కూల్ కేజీబీవీ హై స్కూల్ విద్యార్థులైన విజేతలకు బహుమతులు అందజేసినారు. హైదరాబాద్ లో కోటి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు గా మార్చడం మహిళలందరికీ స్ఫూర్తి అని, రాష్ట్ర ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేస్తున్నాం అని రజక సంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోల్సని భీంరెడ్డి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు, బొంరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చాకలి ఆంజనేయులు, బీజేపీ జిల్లా నాయకులు కాటన్ పల్లి ఆంజనేయులు, డీలర్ తమ్మలి రామచంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనందం, కార్యదర్శి సి వెంకటనర్సిములు, వివేకానంద యువజన సంఘం నాయకులు



గుండుమల రాజేశ్వర్, జేఏసీ జిల్లా అధ్యక్షులు గంగ్య, బిజెపి జిల్లా నాయకులు గదే మహేపాల్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చిలిమిళ్ల చంద్రలింగం, గౌడ సంఘం అధ్యక్షులు మలే కృష్ణయ్య గౌడ్ ఎద్దుల సత్తయ్య గౌడ్, దళిత సంఘం నాయకులు చుక్కయ్య, నాగని వెంకట్రాములు, వెంకటయ్య, నర్సిములు గౌడ్, రజక సంఘం నాయకులు, గ్రామ అధ్యక్షులు మోత్కూర్ లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు చాకలి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి చాకలి వెంకటయ్య, కార్యదర్శులు రాములు, యం భీమయ్య, టి గోపాల్, శ్రీనివాస్, భీమయ్య, రాజు, గోపి, మహేష్, ఆంజనేయులు, హనుమంతు, మహిపాల్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లిలో జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**
కేంద్ర ప్రభుత్వ పాలన, కేంద్ర సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి పట్టం కట్టేందుకు బిజెపి సభ్యత్వం పొందుతున్నారని బిజెపి మక్తల్ అసెంబ్లీ కన్వీనర్ కర్నే స్వామి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం లింగంపల్లి గ్రామంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నె స్వామి పార్టీ నాయకుల కార్యకర్తలతో కలిసి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ అసెంబ్లీ కన్వీనర్ కర్నె స్వామి మాట్లాడుతూ భారతదేశంలో 15 రోజుల వ్యవధి కాలంలో 5 కోట్ల సభ్యత్వ నమోదు చేసుకోవడం అభినందనీయం భారతదేశ ప్రధాని చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీ కార్యకర్తలు కూడా సభ్యత్వ నమోదు చేసుకోవడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాచివార్ మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డి,మక్తల్ మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి



శ్రీనివాసరెడ్డి,లింగంపల్లి బిజెపి పార్టీ నాయకులు తయప్ప,లక్ష్మణ్, ఉప్పరి నరేష్, కురువ శివకుమార్, ఉప్పరి నాగరాజు, నరసింహ, బొక్కి మహేష్, ఎండకుడి మహేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ



-చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించిన : మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):

ఆదిపత్య వర్గాల పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడి దొరలను గడీల నుంచి ఉరికించి తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని కాపాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం సర్వ మండల కేంద్రంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రజక సంఘాల సభ్యులతో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరవనిత చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో పాల్గొన్న వారిలో అగ్రగణ్యులు చాకలి ఐలమ్మ గారని గుర్తు చేశారు. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అణిచివేతకు గురైన బలహీన వర్గాల తిరుగుబాటు తత్వానికి, తెలంగాణ





మహిళా శక్తికి,బహుజనుల ధీరత్వానికి ప్రతీక చిట్యాల చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన ఐలమ్మ జీవితం ఆదర్శనీయమన్నారు. తెలంగాణ సామాజిక, సాంస్కృతిక, అస్తిత్వ ఉద్యమంలో, స్వయం పాలన కోసం కొనసాగిన పోరాటంలో, పెద్ద ఎత్తున బహుజనులు భాగస్వామ్యం కావడం వెనక నాటి వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. కావున యువకులు చాకలి ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆమె సాధనలో అడుగులు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు, రజక సంఘం సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి

-నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

తెలంగాణ వీర వనిత సాయిధ పోరాటం చేసిన ఉక్కు మహిళ సాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఎంపీ మల్లురవి పేర్కొన్నారు.వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, అదనపు కలెక్టర్ దేవ సహాయం, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి,మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ పోరాట పటిమ మనందరికీ స్ఫూర్తిదాయకమని, సామాజిక న్యాయం ఆత్మగౌరవం కొరకు ఆమె పోరాటం చేసిందన్నారు . ఆమె ధైర్య సాహసాలు నేటి తరం వారికి ఆదర్శమని, అని తెలిపారు. ఆమె పోరాట స్ఫూర్తిని నేటి తరం



పుణికిపుచ్చుకోవాలనే భావనతో ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు.ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా, పేదల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరవనిత అని కొనియాడారు. మహిళ పోరాట శక్తికి ప్రతీకగా నిలిచిన ఐలమ్మ, దొరల ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరిగిన రైతాంగ పోరాటానికి ఊపిరిపోసిన యోధురాలని గుర్తు చేశారు. ఐలమ్మ చూపిన తెగువ, శౌర్యం, ధైర్యం ప్రతి ఒక్కరిలో ప్రేరణ కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఖాజా నజీమ్ అలీ అప్సర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

-ఎస్ ఐ నాగలక్ష్మి

పటాన్ చెరు/సెప్టెంబర్26(ప్రజాజ్యోతి)

సుప్రీంకోర్టు నిబంధనల మేరకు ఈ నెల 28వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిన్నారం ఎస్ ఐ నాగలక్ష్మి తెలిపారు రాజీ పడ తగిన కేసులలో భూ సమస్య కేసులు, తగాదాలు కేసులు, రోడ్డు ప్రమాదం కేసులు,ఇరు వర్గాల కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని,న్యాయస్థానం ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. పోలీసులు సిబ్బంది రాజీ పద్ద దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఆమె తెలిపారు.

# దొరల గడిలను కూల్చిన వీరవనిత చాకలి ఐలమ్మ

-ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు



తాండూర్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి :-

తెలంగాణ ప్రాంతంలో పుట్టి పెరిగిన చాకలి ఐలమ్మ ఎంతోమంది పేదలకు అండగా నిలిచిన మహనీయురాలు అందరికి ఆదర్శనీయురాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు.గురువారం రోజు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని తాండూర్ పట్టణంలోని వివిహెచ్ఎస్ స్కూల్ వద్ద గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా ప్రతినిధి పెద్దోళ్ళ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఆనాటి తెలంగాణ సాయుధ పోరాటం ఎదురొడి తురిలో గడిలను కూల్చగొట్టిన యోధురాలు బహుజన చైతన్యానికి మహిళా శక్తికి నిదర్శనమన్నారు. ఆనాటి సాయిధ పోరాటంలో ఎదిరించి నిలిచిన చిట్యాల చాకలి ఐలమ్మ తెలంగాణ విముక్తితో పాటు వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక రకాలుగా పోరాటాలు చేసి మహిళ లోకానికే స్ఫూర్తిదాయకంగా నిలిచిన చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు పి నర్సింలు మాదిగ, జిల్లా కార్యదర్శి మహేందర్ మాదిగ, ప్రజా హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ అంజయ్య,దశరథ్ మాదిగ, నర్సింహారెడ్డి, వి మొగులయ్య, చెన్నారం నర్సిములు, కంతి నర్సింలు ఎమ్మార్పీఎస్ తాండూర్ మండల అధ్యక్షుడు జగదీష్ మాదిగ, చంటన్న తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో వేతనాలు అందడం లేదు

-లబోదిబోమంటున్న1962 పశు వైద్య అంబులెన్స్ సిబ్బంది




కల్వకుర్తి సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి):

గ్రామీణ ప్రాంతాలలో మూగజీవులకు సకాలంలో వైద్య సేవలు అందించిన కానీ సిబ్బందికి మాత్రం సకాలంలో వేతనాలు అందడం లేదని 1962 అంబులెన్స్ సిబ్బంది పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వంనియోజకవర్గానికి ఒక అంబులెన్స్ చొప్పున 100 అంబులెన్సను ప్రారంభించింది అంబులెన్స్ లో నలుగురు సిబ్బంది ఉన్నారు కానీ వారికి చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఎన్నిసార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు మెమొరండం అందజేసిన ఫలితం మాత్రం శూన్యంగా ఉంది కావున ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి జీతాలను తొందరగా వచ్చే విధంగా చూడాలని సిబ్బంది కోరుతున్నారు అలాగే జీతాలు పెరగక ఇంక్రిమెంట్లు రాకసిబ్బందిలబోదిబోమంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సకాలంలో నిధులు చెల్లించి సిబ్బందికి వేతనాలు సకాలంలో అందించాలని అదేవిధంగా సిబ్బంది జీతాలు సిబ్బంది జీతాలు పెంచాలని సిబ్బంది పేర్కొంటున్నారు.

# పారేవుల గ్రామంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**
మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమైన వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం పారేవుల గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. భూమి కోసం,భుక్తి కోసం బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం సాయుధ పోరాటమైతే అందులో తెలంగాణ నిప్పుకణికగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ వెట్టిచాకిరీ విముక్తి కోసం కొంగు బిగించి ఉద్యమంలోకి దూకి భూస్వాములకు వణుకు పుట్టించిందన్నారు. బహుజన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచి భూస్వాములతో పోరాడి అమరురాలైంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశిరెడ్డి,రవి రెడ్డి, మనివర్ధన్,నారరాజు,గ్రామ రజక సంఘం నాయకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం యూనివర్సిటీలో పైలెట్ శిక్షణ కార్యక్రమం

**– హాజరైన ఫ్లైట్ సిమ్యులేటర్ కెప్టెన్ విగో**




**పటాన్ చెరు/సెప్టెంబర్26(ప్రజాజ్యోతి)**
గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో ఫ్లైట్ సిమ్యులేటర్ పై గురువారం రోజు పైలెట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పేస్ జెన్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి కెప్టెన్ విగో హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమానం నిలిపిన ప్రదేశం నుంచి పైకి ఎగిరే వరకు మొత్తం ప్రక్రియను విద్యార్థులకు వివరించారు విమానాన్ని నియంత్రించడం ఎత్తులో ప్రయాణిస్తూ చేసే విన్యాసాలు గాలిలో ఉండగానే ఇంజన్ ఆఫ్ చేసి లిప్టిక్ ల్యాండింగ్ చేయడం వంటివి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు అనంతరం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ రమా శాస్త్రి వేదాల మాట్లాడుతూ పైలెటింగ్ సిస్టంలో అనుభవాన్ని గడించడం అనే అంశాల పైన విద్యార్థులకు వివరించారు ఏరోస్పేస్ లో ప్రతి విద్యార్థి కనీసం ఒక నెల నుంచి మూడు నెలల వరకు ఇంటర్ షిప్ పరిశ్రమ లో శిక్షణ కార్యక్రమంలో స్వీయ అనుభవం నేర్చుకోవాలని తెలిపారు

# లోక్ అదాలత్ లో ట్రాఫిక్ పెండింగ్ కేసులు సత్వర పరిష్కారం

- రిటైర్డ్ జడ్జి సాంబశివుడు
- వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి
- రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ



**చేవెళ్ల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**
ట్రాఫిక్ పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని రిటైర్డ్ జడ్జి సాంబశివుడు అన్నారు. గురువారం చేవెళ్ల కోర్టులో నిర్వహిస్తున్న లోక్ అదాలత్ కార్యక్రమానికి రిటైర్డ్ జడ్జి సాంబశివుడు, రాజేంద్రనగర్ ఏసిపి బాలాజీ, చేవెళ్ల సీఐ వెంకటేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లోక్ అదాలత్ లో ట్రాఫిక్ పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.
డ్రంక్ అండ్ డ్రైవ్ 50 కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. జరిమానాల ద్వారా 130000 వేలు వచ్చాయన్నారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ మాట్లాడుతూ... డ్రంక్ అండ్ డ్రైవ్ డ్రైవింగ్ లైసెన్స్ లేనటువంటి బాధితులకు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు దాని వలన కలిగే దుష్ప్రభావాలు గురించి వివరించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు నియమాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# నవజీవన్ నగర్ లో ఏడు కోట్లు విలువ చేసే ప్రభుత్వ పార్కును కాజేసేందుకు యత్నం

-1986 నుండి 11 గుంటల ప్రభుత్వ భూమి జిహెచ్ఎంసి ఆధీనంలో ఉంది...
-స్థలం మీద తప్పుడు పత్రాలను సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి...
-నవజీవన్ నగర్ కాలనీ అధ్యక్షుడు తాండ్ర అరుణ్ కుమార్...



**బాలానగర్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ మండల రెవెన్యూ పరిధిలో నవజీవన్ నగర్ లో ఏడు కోట్లు విలువ చేసే పార్కును కాజేసేందుకు కొంతమంది కుట్ర చేస్తున్నారని నవజీవన్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు తాండ్ర అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి వాపోయారు. గురువారం బాలానగర్ డివిజన్ పరిధిలో గల నవజీవన్ నగర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బాలానగర్ మండల రెవెన్యూ పరిధిలోని 69వ సర్వేనెంబర్ ప్రకారం 11 గుంటల ప్రభుత్వ భూమిలో ఈ పార్కును ఏర్పాటు చేశారు. ఇక్కడ సుమారు 1000 కి పైగా కుటుంబాలు నివసిస్తూ ఉండడంతో వారికి ఉపయోగపడే విధంగా ఈ పార్కును జిహెచ్ఎంసి అధికారులు రూపొందించారు. స్థానికంగా ఉంటున్న యాదగిరి గౌడ్ అనే వ్యక్తి తప్పుడు పత్రాలను సృష్టించి ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్లలో ఈ స్థలం నాదంటూ అధికారులకు ఫిర్యాదు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1986లో కాలనీ ఏర్పడినప్పటి నుంచి ఈ 11 గుంటల భూమి ప్రభుత్వ ఆధీనంలోనే ఉందని, ప్రస్తుతం ఆ భూమిని కాజేసేందుకు కుట్రపన్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలాంటి వారి పైన కఠిన చర్యలు తీసుకొని జిహెచ్ఎంసి నిర్వహిస్తున్న పార్కులు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి పైన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారు తమకు అండగా ఉండి పార్కు అభివృద్ధికి కృషి చేశారే తప్ప ఎవరి దగ్గర కూడా డబ్బులు అడగలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ నగర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లిలో ఎన్ని చెరువులు కబ్జా అయ్యాయో లెక్కలు తీద్దామా కెటిఆర్




-పదేళ్లలో ఇచ్చిన అనుమతులు.. అక్రమ నిర్మాణాలపై కేటీఆర్ నీ ప్రాసిక్యూట్ చేయాలి....
-టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**
మాజీ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో పర్యటిస్తూ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, శ్రీకాంత్ యాదవ్, లింగం యాదవ్, వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని బాగు చేయండి, హైడ్రా పేరుతో భయపెట్టొద్దు, అక్రమ కట్టడాల పేరుతో సామాన్యుల్ని భయపెడుతున్నారని, అయ్యప్ప సొసైటీ లో ముఖ్యమంత్రి సోదరులు అరాచకం సృష్టిస్తున్నారని కేటీఆర్ పనికి మాలిన మాటలు మాట్లాడుతున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు 2014 లో జేసీబీలు పెట్టి అయ్యప్ప సొసైటీ కూల్చేస్తాం అని నాటకాలాడి ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. గతంలో నాళాల పై 28 వేల అక్రమ కట్టడాలు ఉన్నాయని చెప్పింది మీ నాన్న కెసిఆర్, మీరు అధికారంలో ఉన్న పదేళ్లలో 28 వేలు కాస్త 58 వేల అక్రమ కట్టడాలయ్యాయని అన్నారు. కూకట్ పల్లికి వచ్చావు కేటీఆర్ నీ పక్కనే కబ్జా కోరు అయిన మీ పార్టీ స్థానిక ఎమ్మెల్యేని కూర్చోపెట్టుకుని అక్రమ నిర్మాణాలు గురించి, కబ్జాల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. కూకట్ పల్లి లో గత పదేళ్లలో ఎన్ని చెరువులు కబ్జాలు అయ్యాయో అని లెక్క తిద్దామని అన్నారు. కేటీఆర్ మీరు మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నపుడు మీరు కూకట్ పల్లి వచ్చారు, చెరువుల అక్రమ కట్టడాలకు అనుమతులు ఎవరిచ్చారు మీరు కాదా అని ప్రశ్నించారు.

# నిరుపేద కుటుంబానికి వనస్థలిపురం భక్త సమాజం చేయూత

**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకుని నిరుపేదలు అభాగ్యులకు అండగా నిలవాలని వనస్థలిపురం భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ రంగస్థలం నటులు కళాకారులు ప్రజా సేవకులు సి హెచ్ వి ఆర్ కె మూర్తి పిలుపునిచ్చారు. గురువారం వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీలోని ఆయన నివాసంలో హయత్ నగర్ డివిజన్ వీరన్నగుట్ట వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన సేపూరు లక్ష్మి కి 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులతో పాటు నగదును సిహెచ్ వి ఆర్ కే మూర్తి వాణి దంపతులు అందజేశారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన సేపూరు లక్ష్మి భర్త సేపూరు జంగాచారి(55) దాదాపు నాలుగేళ్ల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొన్న లక్ష్మీ తన భర్తను అనేక ఆసుపత్రులను తిరిగి వైద్యం చేయించుకుని ఆరోగ్యం కుదుటపడడంతో జంగాచారి సెంట్రింగ్ పనికి వెళ్లిన క్రమంలో విద్యుత్ షాక్ గురై మూడు అంతస్తుల భవనంపై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. దాదాపు నాలుగేళ్లుగా మంచానికే పరిమితమైన తన భర్తను రక్షించుకోవడం కోసం ఓవైపు ప్రభుత్వ ఆసుపత్రులకు తిరుగుతూ మరోవైపు దొరికిన కూలినాలి చేసుకొని తన భర్తను చూసుకుంటుంది. బాధితురాలి దీనఆవస్థను తెలుసుకున్న వారు వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేశారు. దీనికి తోడుగా వనస్థలిపురం భక్త సమాజం సభ్యులు, ఎన్జీవోస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ కమిటీ సభ్యులు సైతం కొంత నగదును అందించారు. ఈ సందర్భంగా సిహెచ్ విఆర్కే మూర్తి మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకొని ఇతరులకు



తోచినంత సేవ సహాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మనం చేసే సేవ ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా ఉండాలని, ఎంతోమంది అభాగ్యులు నేటి రోజుల్లో కూడా కనీసం రెండు పూటలైన తిండి తినడానికి నోచుకోలేని పరిస్థితుల్లో జీవనం గడుపుతున్నారంటే మానవతవాదులు స్పందించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో మా వంతుగా సహకారాన్ని అందించామని, నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మీ కుటుంబాన్ని మరికొందరు ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం భక్త సమాజం ప్రముఖులు వివి శాస్త్రి, ప్రముఖ ప్రజా సేవకులు చిట్టి బాల నాగేశ్వరరావు, ఎన్జీవోస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ కార్యవర్గ సభ్యులు భాస్కర్, శ్యామ్,ప్రమోద్, మహావీర్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్రలో వీర వనిత చాకలి ఐలమ్మ



**-తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ నేటితరం యువతలకు ఆదర్శం**

**-మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు పెంద్యాల శ్రీనివాస్**

**మొయినాబాద్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి)**

గడిలపై గళమెత్తి తెలంగాణ రాష్ట్రంలో భూ పోరాటానికి నాంది పలికి. మహిళా చైతన్యానికి ప్రత్యేకంగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని మండల ఉపాధ్యక్షులు పెంద్యాల శ్రీనివాస్ అన్నారు.భూమి కోసం గుత్తి కోసం విముక్తి కోసం తాగిన పోరులో చాకలి ఐలమ్మ వీర వనితగా చరిత్రలో నిలుచిందని పలువురు వ్యక్తులు కొనియాడారు. చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా గురువారం మొయినాబాద్ చౌరస్తా ఐలమ్మ ఫోటోకి మండల అధ్యక్షుడు పెంద్యాల వినోద్ కుమార్. ఉపాధ్యక్షుడు పెంద్యాల శ్రీనివాస్. ఆల్ ఇండియా రాష్ట్ర యువజన సంఘం ఉపఅధ్యక్షుడు బ్యాగరీ రాజు. రాష్ట్ర గౌర్లకుల హక్కుల పరిరక్షణ సమితి యోజన విభాగం అధ్యక్షులు కొకుంట్ల మల్లేష్ గౌడ్. పెంద్యాల రఘు. చాకలి నవీన్. మల్లేష్. శ్రీనివాస్. మహేందర్. తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు అధ్యక్షుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని గొప్ప యోధురాలిగా నిలిచింది. జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోదురాలని కొనియాడారు. పీడిత ప్రజల కోసం ఎనలేని పోరాటం చేసిన చాకలి ఐలమ్మ త్యాగం ఎంతో గొప్పదని గుర్తు చేశారు. భూమి లేకపోతే జిందగీ లేదని రక్త తర్పణం చేసిన బంధంగి దారిలో నడిచి.





పోరు దారిలో అయినవాళ్లను పోగొట్టుకొని అందరికీ అయినదానిలా నిలిచింది అన్నారు.

# ఎమ్మెల్యే గాంధీని మర్యాదపూర్వకంగా కలిసిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**

శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పిఎసి చైర్మన్ గా నియమితులైన సందర్భంగా వివేకానంద నగర్ లోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు వజ్ర శేఖర్ రెడ్డి ఎమ్మెల్యే గాంధీ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీధర్ రావు, సూర్యనారాయణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**- ఐలమ్మ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలి**

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి**



**చేవెళ్ల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తి రెడ్డి అధ్యక్షతన భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం గుండెల్లో నిదుర పోయిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి హాజరై శంకర్పల్లి చౌరస్తాలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐలమ్మ ఆశయ సాధన కోసం యువత పుని చేయాలన్నారు. నేటి యువతరం ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రవలింగం మండల మహిళా సంఘం అధ్యక్షురాలు వడ్ల మంజుల లలిత సుగుణమ్మ వెంకటమ్మ చేవెళ్లమాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీను ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ కందవాడ గ్రామం శంకరయ్య దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ వీర వనిత సాయుధ పోరాటం చేసి వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తి నిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని టీపీసీసీఅధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గాంధీ భవన్ లో ఏర్పాటుచేసిన చిత్ర పటానికి టీపీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ టి.కుమార్ రావు, జనరల్ సెక్రటరీ ప్రేమ్ లాల్, టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, శ్రీకాంత్ యాదవ్, లింగం యాదవ్, వెంకటరమణ పూలమాలలు సిద్ధంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటాన్నిరగిలించిన నిప్పు రవ్వ చాకలి ఐలమ్మ అని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక మన తెలంగాణ వీర వనిత, దొరల పెత్తనాన్ని ఎదురించి రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత, దొరల గడీలను గడగడలాడించిన విప్లవమూర్తి చాకలి ఐలమ్మ అన్నారు. మహిళలకు ఐలమ్మ ఆదర్శమని, వివక్షతను నిరసిస్తూ సాగిన పోరాటం ఎన్నటికీ అనుసరణీయమని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర మరువలేనిదని ఆయన కొనియాడారు.

## తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకనిక ఐలమ్మ

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకనిక చాకలి ఐలమ్మని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ధోబీ ఘాట్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని, రజాకార్లను తరిమికొట్టి తెలంగాణ సాయుధ పోరాటానికి బీజం వేసిందని, ఆమె పోరాట స్ఫూర్తిని నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని కృష్ణా రావు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, బాలకృష్ణ, రాము గౌడ్, భాగయ్య, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలు స్ఫూర్తిదాయకం





**-ధైర్యం ఆత్మవిశ్వాసానికి ప్రతీక చాకలి ఐలమ్**

**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , సెప్టెంబర్ 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ఉద్యమ స్ఫూర్తి ప్రదాత గొప్ప పోరాట యోధురాలు తెలంగాణ పౌరుషాన్ని, పోరాట స్ఫూర్తిని చాటి చెప్పిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె ఆశయ స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం, వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ ప్రక్కన గలవీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని ప్రదాత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో వెనుక బడిన తరగతుల శాఖ అధికారి జగదీష్, రజక సంఘం ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సన్నాహక సమావేశం

**-వచ్చే నెల 25 నుండి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి.**

**-జిల్లా అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష.**

**సంగారెడ్డి , సెప్టెంబర్ 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



వచ్చే నెల 25 నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఖరీఫ్ 2024 -25 సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ, పోలీస్ శాఖ రవాణా శాఖ, అధికారులతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో వరి సాగు 1,49,370 ఎకరాలలో వరి పంట సాగు చేసారని, 37342.50 టన్నులు దిగుబడి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసినట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో పండిన వరి ధాన్యం కొనుగోలు కోసం ఈనెల 25 నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలన్నారు. క్రాఫ్ బుకింగ్ వివరాలు వ్యవసాయ శాఖ అందించాలన్నారు. రైతులు తూర్పారబట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సూపర్ ఫైన్ రకానికి క్వింటాలుకు రూ .2320 రూపాయలు కామన్ వెరైటీ ధాన్యానికి రూ.2300 రూపాయలు సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ 500 అదనంగా చెల్లించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలను తేమశాతం కొలిచే యంత్రాలు ధాన్యం తూర్పారబట్టే యంత్రాలు తార్పాలియన్ కాగితాలు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మౌలిక వస్తువులు కల్పనపై అధికారులు దృష్టి సారించాలన్నారు. రైతులకు నష్టం వాటిల్లకుండా అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సూచించారు ధాన్యం సేకరణ ముగిసే వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో లారీలను సమకూర్చాలని రవాణా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు ధాన్యం ఎగుమతులు దిగుమతులు వెంట వెంటనే జరిగేలా అవసరమైన సంఖ్యలో మిల్లర్లు తోపాటు కొనుగోలు కేంద్రాల్లో కూడా హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యం నిలువ చేసేందుకు సరిపడా గోదాములను ఇతర ప్రదేశాలను గుర్తించాలని అధికారులకు సూచించారు అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలన్నారు. నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యం తూర్పారబట్టి రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ధాన్యం సేకరణలో ఉత్పన్నమయ్యే సమస్యలను అధికారులు వెంట వెంటనే పరిష్కరించాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వెంటనే మిరులకు తరలించేలా చూడాలన్నారు జిల్లా యంత్రాంగం తరపున రైతులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు మిల్లర్లు సమన్వయంతో పని చేస్తూ రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డి ఎం సివిల్ సప్లై కొండలరావు, డి.ఎస్.పి సత్తయ్య, రవాణా శాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, తూనికలు కొలతల అధికారులు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బానిసత్వంగా ఉండొద్దనే దానికి నిదర్శనం వీరవనిత చాకలి ఐలమ్మ





**-టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**సంగారెడ్డి , సెప్టెంబర్ 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గార్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. బానిసత్వంగా ఉండొద్దనే దానికి నిదర్శనం వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు . 129 సంవత్సరాల క్రితమే బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన నారీమని చాకలి ఐలమ్మ , ఆమె పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వీర నారీ చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తను నమ్మిన సిద్ధాంతం కోసం తనను నమ్మి తనతో వచ్చిన ప్రజల కోసం పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని , ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించాలని, ఇప్పుడున్న ఆధునికరణలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఈ సమాజంలో ఎన్నో రుగ్మతలు ఉన్నాయి , వాటిపై పోరాటం చేయాలంటే చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని గొంతు విప్పి మాట్లాడాలన్నారు అంతకుముందు



జిల్లా కలెక్టరేట్ ప్రక్కన గల వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమం లో జిల్లా రెవెన్యు అధికారి పద్మజ రాణి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీశ్ , రజక సంఘము అధ్యక్షులు నామాల నాగేశ్, తెలంగాణ బి.సి.సంగము వర్కింగ్ ప్రసిడెంట్ ప్రభు గౌడ్ ,యువజన సంఘాల అధ్యకుడు కూన వేణు గోపాల్, కల్లుగీత కార్మిక సంఘం జనరల్ సిక్రేటరీ రమేష్ గౌడ్ లింగ బలిజ సంఘం అధ్యకుడు పృద్వీరాజ్,లింగ బలిజ సంఘం జనరల్ సెక్రటరీ మల్లికార్జన్ పాటిల్, యస్ యస్.టి విజిలెన్స్ కమిటి సభ్యులు దుర్గప్రసాద్ , ప్రకాశ్ రాతోడ్ , సత్తయ్య , వెంకటేశము , శివ, దత్తు, గణేష్, వివిద రజక సంఘ నాయకులు, శ్రీమతి కె.వి. అమర్ జ్యోతి, ఏ.బి.సి.డి.ఓ. శ్రీ మతి భాగ్యలక్ష్మి, ఏ.బి.సి.డి.ఓ, వసతి గృహ సంక్షేమాధికారులు మరియు కార్యాలయ సిబ్బంది హాజరైనారు.

## భూమికోసం భుక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మను మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలి

**-కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్...**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**



పోరాడితే పోయేదేమీ లేదు అంటూ తెగువ చూపిన చాకలి అయిలమ్మ ను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత, మహిళలు ముందుకు సాగాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి మూసాపేట్ లోని రజక సంఘం అధ్యక్షులు నోముల సుందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర నారి ఐలమ్మ అంటూ కొనియాడారు. రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ పోరాటస్ఫూర్తి భావితరాలకు ఆదర్శమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి దారి కోటి లోని మహిళా కళాశాలకు ఆమె పేరు పెట్టడం మహిళల పట్ల ఉన్న గౌరవభావాన్ని తెలియజేస్తుందన్నారు. అనంతరం అక్కడి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, నాగిరెడ్డి, తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రతాప్ రెడ్డి, కర్కె పెంటయ్య , రఘు ,పుష్ప రెడ్డి, , నయీమ్, సతీష్ గౌడ్ ,చున్ను పాషా , సుధాకర్, ప్రకాష్, జమీర్ , షకీల్ ,అరుణ్, సచిన్, శివ చౌదరి, బచ్చుమల్లి సంధ్య, జోజమ్మ, కర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోయిన సెల్ ఫోన్ పర్సు అప్పగింత

**-ఏ ఎస్ ఐ రఘుకు ప్రత్యేక అభినందనలు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

హయత్ నగర్ కుంట్లూర్ పరిధిలో వనస్థలిపురం ట్రాఫిక్ ఏ ఎస్ఐ రఘు డ్యూటీ నిమిత్తం పనిచేస్తుండగా రోడ్డుమీద పర్స్ సెల్ ఫోన్ దొరకటంతో అందులోని ఫోన్ నెంబర్ ఆధారంగా ఫోన్ చేయగా వారు ఖమ్మం నుండి హయత్ నగర్ లోని సూర్య నగర్ కాలనీ వెళ్లే క్రమంలో తన సెల్ ఫోన్ పర్సు చౌరస్తా వద్ద పోగొట్టుకోవడం జరిగింది అనంతరం ఫోన్ చేయగా వాళ్ళ అన్న తో ఫోన్ మాట్లాడడం జరిగింది వారి చెల్లి అయినటువంటి వినోద కి ఫోన్ చేసి పిలిపించినారు అనంతరం వారికి సెల్ ఫోన్ పర్స్ లో కొంత డబ్బు అప్ప చెప్పడం జరిగింది అక్కడ ఉన్న ప్రజలు ఇది గమనించి ఏ ఎస్ ఐ రఘును ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

# నియోజకవర్గంలోని ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

**-అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మంచినీళ్లు, డ్రైనేజీ, రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులతో కలసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో మొన్న కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిన్నాయి. మంచినీటి పైప్ లైన్ సరిగా లేకపోవడం వల్ల నీళ్లు రావడం లేదని పిర్యాదులు అందాయని అన్నారు. అధికారులు అందరు రాబోయే పండుగలు దృష్టిలో పెట్టుకొని రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థ పనులు ముమ్మరం చేయాలన్నారు. అదే విధంగా నూతన రోడ్లు, డ్రైనేజ్ మంచినీటి వ్యవస్థ వేయడానికి కావలసిన నిధుల కోసం అంచనాలను



తయారు చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. బతుకమ్మ పండుగకు రంగదాముని చెరువు వద్ద కావలసిన ఏర్పాట్లను అధికారులు సమన్వయం చేసుకొని ఆడపడుచులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు ఇంజనీరింగ్ ఈ ఈ గోవర్ధన్, శ్రీనివాస్, డిఈలు శ్రీదేవి , శంకర్, ఏఈలు, వాటర్ వర్క్స్ జిఎం ప్రభాకర్, డీజిఎంలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

-నేటి యువతకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ

-కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఈ రోజు గురువారం ఉదయం ఎల్ బి నగర్ నియోజకవర్గం చింతలకుంట చెక్ పోస్ట్ వద్ద చాకలి ఐలమ్మ ఐక్య వేదిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంలో చాకలి ఐలమ్మ ఐక్య వేదిక అధ్యక్షుడు బాతురాజు నరసింహ, చంద్రయ్య, దుర్గయ్య గౌడ్, బొంగు వెంకటేష్ గౌడ్, అంజయ్య , వెంకటేష్, శ్రీనివాస చారీ,ఈశ్వర్,రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకిచ్చిన హామీలు నేరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి సురేఖ

- దుబ్బాకలో కళ్యాణి లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు అందజేత



తొగుట సెప్టెంబర్26 (ప్రజా జ్యోతి):

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ శాఖ ఆటవి శాఖ మంత్రి కొండ సురేఖ పేర్కొన్నారు. గురువారం దుబ్బాక నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు దుబ్బాకలోని రంజిత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో చెక్కులను చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అంటేనే పేద ప్రజల పార్టీ అని పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని మరికొంతమందికి చేయడం జరుగుతుందన్నారు. అలాగే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా లాంటి పథకాలు అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పథకాలకు శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. రానున్న రోజులు ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు విమర్శలు చేసిన వాటిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి నియోజకవర్గంలోని ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకున్న పాతకోట తండా ప్రజలు





(ప్రజా జ్యోతి సెప్టెంబర్26/ తలకొండపల్లి)

వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పాతకోట తండా గ్రామంలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 174 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అలివేలు జీర్య,మాజి ఉప సర్పంచ్ పద్మ గురు సింగ్,గ్రామ అధ్యక్షుడు,గోపి నాయక్, యూత్ ప్రెసిడెంట్,శ్రీను నాయక్,వార్డు మేంబర్ శ్రీను నాయక్,రవీందర్ నాయక్,తావుర్య నాయక్,రాజేష్ నాయక్,వెంకటేష్ నాయక్,ఉమ్ల నాయక్, తండా పెద్ద మనసులు దేశ్య నాయక్, పత్య నాయక్,కిషన్ నాయక్, ఆశ వర్కర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు





(ప్రజా జ్యోతి సెప్టెంబర్26/ తలకొండపల్లి)

నేడు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా తలకొండపల్లి మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళ్లు అర్పించడం జరిగింది, బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్, మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్ మాట్లాడతూ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు,చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి చాకలి ఐలమ్మ ఇక ముందు కూడా ఆమె పోరాట స్ఫూర్తిని తీసుకొని ప్రజల పక్షాన పోరాడుతాం అన్నారు. కార్యక్రమం అనంతరం జయంతి సందర్భంగా మిఠాలు,పళ్ళు పంపిణి చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సింగిల్ విండో డైరెక్టర్ పోతుగంటి యాదయ్య,బీజేపీ నాయకులు శాంతకుమారి యాదయ్య,కిసాన్ మోర్చా నాయకులు పద్మ గణేష్,యాదయ్య, కృష్ణ,యువమోర్చ నాయకులు కిరణ్, మహేష్,శ్రవణ్, తరుణ్,రవి,రాజు, రవీందర్,సంతోష్, మల్లి కార్జున్,వీరేష్ గార్లు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి

జగదేవపూర్, సెప్టెంబర్26(ప్రజాజ్యోతి)



భూమికోసం భుక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి అయిలమ్మ 129 వ జయంతి సందర్భంగా జగదేవపూర్ మండలంలోని అలిరాజిపేట్, తిగుల్, జగదేవపూర్, పీర్లపల్లి, బస్వాపూర్, వట్టిపల్లి తదితర గ్రామాల్లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటిస్తూ పోరాటం చేసిన చాకలి ఐలమ్మ తెలంగాణ సమాజానికి ఆదర్శ దాయకమని కొనియాడారు. కోఠిలోని మహిళ యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం అభినందనీయమన్నారు. నేటితరం యువత, మహిళలు ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల రజక సంఘం అధ్యక్షులు సత్తయ్య, నర్సింలు, యాదగిరి, స్వామి, శ్రీనివాస్, బిక్షపతి, రమేష్, వివిధ పార్టీల నాయకులు భూమయ్య, సుధాకర్ రెడ్డి, నర్సింహ్మారెడ్డి, బాలకృష్ణరెడ్డి, యాదవరెడ్డి, బాలకిసాన్, సాయిబాబా, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ

**-భూ పోరాటం నుండి సాయిధ పోరాటం వరకు పోరాడిన వీర వనిత సాకలి ఐలమ్మ**

**-బహుజన ఆత్మగౌరవానికి ప్రతిక నాటి తెలంగాణ ఉద్యమకారుని ఐలమ్మ**

**-సాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు**

**-రాష్ట్ర రజక రిజర్వేషన్ సమితి వర్కింగ్ సెక్రటరీ గౌరీ గారి పరుశరాములు**

**రాయపోల్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి**



రాయపోల్ మండల కేంద్రంలోని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా సాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రజక రిజర్వేషన్ సమితి వర్కింగ్ సెక్రటరీ గౌరీ గారి పరుశరాములు మాట్లాడుతూ ఆనాటి నిజం నిరంకుశత్వానికి ఎదురు నిలిచి రజాకర్ల ఆగడాలకు అడ్డు నిలిచి భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పేద ప్రజల పక్షాన పోరాటం చేసి దున్నేవాడిదే భూమి అనే నినాదంతో భూమిలేని నిరుపేదలకు కొన్ని వేల ఎకరాల భూమి పంచి పేదల గుండెల్లో నిలిచిన తెలంగాణ వీరనారి సాకలి చిట్యాల ఐలమ్మ తెలంగాణ మహిళ లోకానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సాకలి ఐలమ్మ పోరాటం చిరస్మరణీయం నాటి రైతంగ సాయుధ పోరాట వీరవనిత చిట్యాల ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ఆమె స్ఫూర్తి అని పేర్కొన్నారు ఒక వ్యక్తి జీవితంలో జరిగిన సంఘటనలు ఆమెను ఉద్యమకారునిగా మార్చిందని అన్నారు. సాదాసీదాగా జీవితం గడిపే సాకలి ఐలమ్మ విప్లవబాటలో పయనించింది అని బానిసత్వ పాలనలో మగ్గుతున్న వర్గాలకు ఊపిరి పోసి సాకలి ఐలమ్మ ధైర్యం సాహసం తన సర్వస్వాన్ని త్యాగం చేసి ఉద్యమ బాటలో ఉరకలు వేస్తూ పెతందారుల రజాకారులను ఎదుర్కొని వీరవనితగా నిలిచిందని దశబ్ద కాలం కిందే సాధారణ స్త్రీ ఆమె చిట్యాల ఐలమ్మ అని అన్నారు సెప్టెంబర్ 26 ,1895లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కృష్ణాపురంలో జన్మించి నా సాకలి ఐలమ్మ రజక కుటుంబంలో జన్మించిన ఆమెకు బాల్యంలోనే తల్లిదండ్రులు వరంగల్ జిల్లా పాలకుర్తి కి చెందిన చిట్యాల నరసయ్యతో వివాహం జరిపించారు, సాకలి ఐలమ్మ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం సాకలి వృత్తి వీర జీవనాధారం కాగా కులవృత్తితో జీవన కొనసాగిస్తూ భర్తతో కలిసి వ్యవసాయం చేయాలని ఆమె నిర్ణయించుకుందని అన్నారు .అగ్రకులాలు అణగారిన కులాలపై దౌర్జన్యం బానిసత్వం కొనసాగుతున్న తరుణంలో విప్లవ స్ఫూర్తికి బీజాలు నాటాయి స్త్రీల మీద దొరల ఆకృత్యాలు భూస్వామ్య వర్గాల దౌర్జన్యాలు నాటి సమాజంలో అమాయక జనానికి కంటిమీద కొనుక్కు లేకుండా సాధారణ ప్రజలను బలవంతంగా పొలాల్లో పని చేయించుకునే వారు అని అన్నారు .మల్లంపల్లి భూస్వామి పాలకుర్తి లో ఉన్న 40 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం ప్రారంభించింది పట్వారి శేషగిరిరావు ఐలమ్మ తన కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి తెచ్చారని దీంతో అగ్రహించిన పట్వారి దేశముఖ రామచంద్ర రెడ్డికి ఫిర్యాదు చేశారు తెలంగాణ ఉద్యమ కారుని వీర వనిత తొలి భూపోరాటానికి నంది పలికిన వీరమాత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి మహిళా స్ఫూర్తికి ఆదర్శంగారజక కులంలో పుట్టడం గర్వకారంగా ఉంది అన్నారు ఆమె యొక్క ఉద్యమ స్ఫూర్తితో రజకులమంతా ఏకమై ఆమె యొక్క ఆశయ సాధనలను కొనసాగించడంలో మండల రజకులం ముందుంటామని అన్నారు అలాగే సాకలి ఐలమ్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున ప్రభుత్వానికి ఉద్యమాభి వందనాలు తెలిపారు ఈ కార్యక్రమంలో , చింతకింది మంజూర్ చెప్యల స్వామి, మైసి గారి బుధవ్వ, చింతకింది రాజు ,మైసిగారి సచిన్, బాగారి మహేష్ ,చింతకింది మహేష్, చింతకింది యాదయ్య చింతకింది లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# పోషకాహారం తోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు

**-మండల వైద్యాధికారి డాక్టర్ బల్ల మహారాజ్**

**రాయపోల్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి**



పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి వారిని సాధారణ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాయపోల్ మండల వైద్యాధికారి డాక్టర్ బల్ల మహారాజ్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషకాహార లోపం ఉన్న చిన్నారులకు వైద్యం, పోషకాహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలలో నిత్యం ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని, తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలన్నారు. అక్కడ అందించే పోషకాహారం పిల్లలకి ఇవ్వాలన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో పోషకాహారా లోపం మరియు తక్కువ బరువు ఉన్న పిల్లల్లోని ఆరోగ్య లోపాలను గుర్తించి వారిని సాధారణ స్థాయికి తీసుకురావడానికి పరీక్షించడం జరిగిందన్నారు. రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 19 మంది పిల్లలను గుర్తించడం జరిగిందని, వారిని పరిశీలించి వారు సాధారణ బరువు పెరగడానికి ప్రత్యేక శ్రద్ధ జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టికాహారం పిల్లలకు ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచిస్తూ వైద్యం అందించి మందులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ లు అనురాధ, షబానా, అంగన్వాడీ టీచర్ లు, ఆరోగ్య సిబ్బంది ఆశ వర్కర్లు మాతృమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**చేర్యాల ప్రజాజ్యోతి :**

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐలమ్మ సాహస పోరాటాన్ని నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపారాణి శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు మంగోలు చంటి, పశ్చిమడ్ల సతీష్ గౌడ్, యాట కనకమ్మ యాదగిరి, కో ఆప్షన్ నెంబర్ ఆరోగ్య రెడ్డి, నాయకులు తిరుపతి గౌడ్, మంచాల కొండయ్య, ఇన్నారెడ్డి, కందుకూరి సిద్ధిలింగం, పచ్చిమడ్ల మానస, బూరగొని శ్రీనివాస్ గౌడ్, నీరటి ఎల్లయ్య, శ్రీను, రాజేందర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ లచ్చవ్వ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు

**నంగునూరు ప్రజాజ్యోతి :**



నంగునూరు మండల నర్మేట గ్రామానికి చెందిన మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు లింగంపల్లి లచ్చవ్వ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సంతాపం వ్యక్తం చేశారు.. లింగంపల్లి లచ్చవ్వ మాజీ సిఎం కెసిఆర్ మంత్రి గా ఉన్న సమయం లో నర్మెట్ట, గ్రామపంచాయతీల నుంచి ఎంపీటీసీ గా గెలుపొంది ఎంపీపీ గా బాధ్యతలు చేపట్టి ప్రజా సేవలో ఉన్నారని.తెలంగాణ ఉద్యమంలో, పార్టీ లో ఎంతో క్రియశిలకంగా పని చేసిందని గుర్తు చేశారు. ఆమె మృతి బాధాకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలియ జేశారు.

## ఉచిత దంత వైద్య శిబిరం

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**




లయన్స్ క్లబ్ ఉచిత దంత వైద్య శిబిర వారోత్సవాలలో భాగంగా తెలంగాణ దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ అరవింద్ నేతృత్వంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ వారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు హర్షనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెల్త్ అండ్ హై జిన్ డాక్టర్ శ్వేత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సువర్ణాదేవి, లైన్స్ క్లబ్ బాధ్యులు గంప రమేష్ లయన్, జోజీ లయన్ పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జిలతో కార్యదర్శులు నిరసన



జగదేవపూర్,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి)

నల్లగొండ జిల్లాలో ఎంపీడీవో కార్యదర్శులను విధుల నుంచి తొలగించడాన్నీ ఖండిస్తూ గురువారం మండల కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో మండల కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా టి పి ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ఎంపీడీవో కార్యదర్శులను విధుల నుండి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిధులు లేని కారణంగా కార్యదర్శులు తమ సొంత ఖర్చులతో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారని చెప్పారు. అక్కడి అధికారులు విధులు సక్రమంగా నిర్వహించడం విధుల నుంచి తొలగించడం సరైనది కాదన్నారు. వెంటనే అధికారులు స్పందించి వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. లేని రాష్ట్రవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యదర్శులు శైలేష్, మల్లేశం, భాను ప్రకాష్, ప్రవీణ్, నవీన్, సాయిబాబా, మమత తదితరులు ఉన్నారు.

## దుబ్బాకలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ వద్ద రచ్చ



సెప్టెంబర్26(ప్రజాజ్యోతి)



దుబ్బాకలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం రచ్చ రచ్చగా మారింది. కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు హాజరయ్యారు. మంత్రి తో పాటు స్టేజి పైకి వెళ్లారు కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. దీంతో స్టేజి పైకి ఓడిపోయిన వారు రావద్దని, ప్రోటోకాల్ పాటించాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు పట్టు బట్టారు. దీంతో కచ్చితంగా స్టేజి పైనే శ్రీనివాస్ రెడ్డి ఉంటాడని కాంగ్రెస్ నేతల ఆందోళన చేపట్టారు. మూడు పార్టీల కార్యకర్తలు పోటా పోటీ నినాదాలు..తోపులాట జరిగింది. దీంతో కార్యకర్తలను నిలువరించేందుకు తంటాలు పడ్డారు పోలీసులు. స్టేజి నుంచి కిందికి దిగాడు చెరకు శ్రీనివాస్ రెడ్డి. ఇక రసాభాస మధ్య కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు మంత్రి కొండా సురేఖ.

# జగదేవపూర్ లో సమస్యల తిష్ట

- ప్రధాన రోడ్డుపై పారుతున్న మురుగు
- మధ్యలో ఆగిన ఫంక్షన్ హాల్ పనులు
- నిరుపయోగంగా క్రీడా ప్రాంగణం
- ప్రారంభానికి నోచుకుని ఐఓసీ
- కెనాల్ పక్కన చెత్త కాల్చివేత

జగదేవపూర్, సెప్టెంబర్26(ప్రజాజ్యోతి): మండల కేంద్రమైన జగదేవపూర్ లో సమస్యలు తిష్ట వేశాయి..ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్య పనులు పడకేశాయి. అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు..దీంతో మండల ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటారు.

### రోడ్డుపై పారుతున్న మురుగునీరు



జగదేవపూర్ మీదుగా భువనగిరికి వెళ్లే ప్రధాన రోడ్డు సౌకర్యం ఉంది. కాగా రోడ్డుకు ఇరువైపుల వర్షం నీరు, ఇళ్ల నుండి వచ్చే మురుగు నీరు పోయేందుకు డ్రైనేజీ లేకపోవడంతో రోడ్డుపైనే నిలిచి దుర్వాసన వెదజల్లుతుంది. పలు సార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమస్య గురించి వివరించి వినతిపత్రాలు అందించిన ఫలితం లేదని మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు వాపోతున్నారు. గొల్లపల్లి చౌరస్తా వద్ద రోడ్డుపై గుంతలు ఏర్పడి నీళ్లు నిల్వడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తాత్కాలికంగా మొరం పోసిన మళ్ళీ నీరు నిలుస్తుంది.

### మధ్యలో ఆగిన ఫంక్షన్ హాల్



జగదేవపూర్ లో గత ప్రభుత్వ హయాంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం రూ. కోటికి పైగా నిధులు మంజూరు కాగా సదరు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. ఫంక్షన్ పనులు చివరి దశకు వచ్చినప్పటికీ బిల్లులు రావడం లేదని ప్రస్తుతం పనులు ఆగిపోయాయి. బండలు, విద్యుత్ సౌకర్యం, నీటి వసతి, తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తే పూర్తి అవుతుంది. పనులు ఆగిపోవడం వల్ల పశువుల గ్రాసానికి, పశువులు కట్టేయడానికి అడ్డగా మారుతుంది. వెంటనే అధికారులు స్పందించి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### నిరుపయోగంగా క్రీడా ప్రాంగణం



జగదేవపూర్ సమీపంలో నిర్మించిన క్రీడా ప్రాంగణం ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. ప్రాంగణంలో గడ్డి పెరిగి పశువులకు మేతగా మారింది. ఏర్పాటు చేసినప్పటి నుంచి అక్కడ క్రీడలు ఆడింది లేదని, క్రీడా పరికరాలు కూడా వృధా అయ్యాయని గ్రామ యువకులు చెబుతున్నారు. బోర్డుకు పరిమితం అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రీడా ప్రాంగణాన్ని వినియోగంలోకి తీసుకరావాలని క్రీడా కారులు కోరుతున్నారు.

### ప్రారంభానికి నోచుకుని ఐఓసి

మండల కార్యాలయాలు అన్ని ఒకచోట ఉండేలా గత ప్రభుత్వం సమీకృత భవనాలకు శ్రీకారం చుట్టింది. జగదేవపూర్ లో మదన దుర్గమ్మ ఆలయానికి వెళ్లే రోడ్డులో సమీకృత భవనం నిర్మించారు. పనులు పూర్తి కాగా భవనం అవరణలో సిసి రోడ్డు వేయడం మిగిలింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటై పది నెలలు కావస్తున్న నేటికి ఐఓసిని ప్రారంభించడం లేదు. దీంతో వివిధ శాఖల అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం మండల కార్యాలయాలకు వెళ్లే మట్టి రోడ్డు వర్షాలకు కయ్యలు కోసింది. దీంతో ప్రజలు వాహనాలపై ఆటుగా వెళ్లలాంటే జంకుతున్నారు. అధికారులు స్పందించి ఐఓసిని ప్రారంభించాలని కోరుతున్నారు.

### లక్ష్యం నీరుగారుతుంది



కంపోస్టు ఎరువును తయారు చేయాలన్నా ఉద్దేశంతో గ్రామాల్లో డంపుయార్డులను ఏర్పాటు చేశారు. జగదేవపూర్ లో ఏర్పాటు చేసిన డంపు యార్డులో కంపోస్టు ఎరువు తయారు కళగానే మిగులుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టరు ద్వారా ఇంటింటా సేకరించి చెత్తను డంపుయార్డులో వేరు చేయకుండా కెనాల్ పక్కన వేసి కాల్చి వేస్తున్నారు. తడిపోడి చెత్తను వేరు చేసి కంపోస్టు ఎరువును తయారుచేసి నాటిన మొక్కలను ఎరువుగా వాడుకోవాలి కానీ చెత్తను కాల్చివేయడం వల్ల లక్ష్యం నీరుగాతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి జగదేవపూర్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సఫాయి కార్మికుడికి ఆర్థిక సహాయం

జగదేవపూర్, సెప్టెంబర్26(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన మాచర్ల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం మృతుడు కుటుంబాన్ని గ్రామానికి చెందిన వివిధ శాఖల ఉద్యోగులు, యువకులు పరామర్శించి వారికి నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాలు మరియు కొంత డబ్బు వారికి అందించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి అరుణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి భాను, కారోబార్ రాంరెడ్డి, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్లు, మహిళా సంఘాల సీఏ, గ్రామ లైన్ మెన్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు సహాయం అందించారు.



# ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా దర్బార్





**-ఉపాధి హామీ పనులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**-ఉపాధి హామీ పనులలో అవకాతవకలు జరితే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవు**

**-జిల్లా అదనపు డిఆర్డిఓ బాలకృష్ణ**

**రాయపోల్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి**

గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు ఉపాధి కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పించి జీవనోపాధి ఇవ్వడం జరుగుతుందని ఆ పథకంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడిన సహించేది లేదని సిద్దిపేట జిల్లా అదనపు డిఆర్డిఓ పిడి బాలకృష్ణ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రం ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీలో భాగంగా ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం - దౌల్తాబాద్ మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన 620 పనులకుగాను 3 కోట్ల 16 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ పనుల పై 14 వ విడత తేది. 19.09.2024 నుంచి 25.09.2024 వరకు సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే మండల పరిషత్ ఆవరణలో సామాజిక తనకి ప్రజా వేదిక నిర్వహించడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన సామాజిక తనిఖీలు సామాజిక తనిఖీ బృందం దృష్టికి వచ్చిన సమస్యల పై చర్చించి జరిగిన తప్పులను సరిదిద్దడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. వివిధ గ్రామాలలో వెలువడిన సమస్యలపై జరిమానా, రికవరీ రూ.75,300 వేయడం జరిగిందన్నారు. సామాజిక తనిఖీలు వెలువడిన సమస్యలు పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. అలాగే పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. పేద ప్రజల ఉపాధి కల్పన కోసం ప్రవేశపెట్టిన పథకాన్ని నీరుగారిచే ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శివాజీ, క్వాలిటీ కంట్రోలర్ సంతోష్, ఇంచార్జ్ ఎంపీడీఓ గఫూర్ ఖాద్రి, సూపరిండెంట్ జైపాల్ రెడ్డి, ఏపీవో రాజు, సామాజిక తనిఖీ ఎస్ఆర్పి రవి, సామజిక తనిఖీ డీఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, విఎస్ఏ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# తపాలాశాఖ ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-తపాలా శాఖ సూపరింటెండెంట్ శ్రీహరి**

**రాయపోల్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి**

తపాలా శాఖ ద్వారా సరికొత్త భీమా పథకాలు ప్రవేశపెట్టినట్లు వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ సూపరింటెండెంట్ శ్రీహరి అన్నారు. గురువారం మెదక్ డివిజన్ పరిధిలో గల దొమ్మాట బ్రాంచ్ పోస్టాఫీసు ఆవరణలో తపాలా శాఖ ఆధ్వర్యంలో భీమా పాలసీలపై అవగాహన సమావేశం నిర్వహించారు. తపాలా శాఖలో ప్రమాద భీమా పాలసీ తీసుకుని మే నెలలో బిల్డింగ్ పనులు చేస్తూ కరెంటు లైను తాకి ప్రమాదవశాత్తు మృతి చెందిన అల్వాల్ గ్రామానికి చెందిన పుల్ల పరశురాములు భార్య పుల్ల లావణ్యకు రూ. ముప్పై లక్షల ప్రమాద భీమా పాలసీ చెక్కును తపాలా శాఖ సూపరింటెండెంట్ శ్రీహరి గారు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా సేవలందిస్తున్న అనేక భీమా పథకాలపై ప్రజలకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దౌల్తాబాద్ మండలంలోని వివిధ ప్రాంతాల నుండి హాజరైన ప్రజలకు తపాలా భీమా పాలసీలపై అవగాహన కల్పించారు. కేవలం రోజుకి రూ. 2 చెల్లించడం ద్వారా 15 లక్షల ప్రమాద బీమా పాలసీ పొందవచ్చని, ఇన్సూరెన్స్ చేసుకోవడం ద్వారా ధీమాగా, ప్రశాంతంగా ఉండవచ్చని, గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖ ద్వారా అందిస్తున్న భీమా పాలసీ పథకాలపై ప్రజలకు అవగాహన




కల్పించాలని సంబంధిత పోస్ట్ మాస్టర్లకు సూచించారు. తపాల శాఖ ద్వారా అందిస్తున్న భీమా పాలసీ పథకాలపై ఒక్కొక్కటిగా సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ సౌత్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ కులకర్ణి సందీప్, ఐపిపిబి మెదక్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, నివాభూప ఏరియా మేనేజర్ అర్జున్, స్టార్ సౌత్ జొనల్ హెడ్ నవీన్ కుమార్ రెడ్డి, మెయిల్ ఓవర్సీర్లు వెంకటకృష్ణ, విజయ్, దోమ్మాట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శంకర్,అల్వాల్ అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కరీం బెగ్, మండలంలోని వివిధ గ్రామాల పోస్ట్ మాస్టర్ లు, దొమ్మాట గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# అధికారులను విధులను తప్పించాలి

**చేర్యాల ప్రజాజ్యోతి :**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చేర్యాల లో పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులను వారి బాధ్యతల నుండి తప్పించాలని దుల్మిట్ట మండల ప్రధాన కార్యదర్శి గద్దల మహేందర్ కోరారు . నేటి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో వీరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ, నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్నారని ఆరోపించారు.వీరిని విధుల నుండి తొలగించాలని డి సి ఓ ని కోరారు. ఇలాంటి అధికారుల పనితనం వల్ల రైతాంగం చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవకాశం ఉన్నందున, వీరిని విధుల నుండి వెంటనే తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

# చేవెళ్ల ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన పురన్ దాస్

**చేవెళ్ల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**



చేవెళ్ల మండల నూతన ఎంఈఓ గా పురన్ దాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సయ్యద్ అక్బర్ శంకర్పల్లి కి వెళ్లారు. పురన్ దాస్ చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామంలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# అనంత్ అంబానీ ముర్రే ఆచిన్‌క్లోస్ భారతదేశంలో 5,000 జియో-బిపి ఛార్జింగ్ పాయింట్‌లు




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):**

రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డైరెక్టర్ అనంత్ ముఖేష్ అంబానీ బిపి సీఈఓ ముర్రే ఆచిన్‌క్లోస్ గురువారం ఆర్ ఐ ఎల్ , బిపి మధ్య ఇంధనాలు, మొబిలిటీ జాయింట్ వెంచర్ అయిన జియో-బిపి యొక్క 500వ జియో -బిపి పల్స్ ఇవి-ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు.ఇవి -ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించడం వల్ల ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్,జియో వరల్డ్ ప్లాజా,జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అతిథులకు యాక్సెస్ లభిస్తుంది, ఇది 5000వ జియో-బిపి పల్స్ ఛార్జింగ్ పాయింట్‌ను ఇన్‌స్టాల్ చేయడం గుర్తుగా ఉంది. భారతదేశంలో.జియో-బిపి దాని ఇవి-ఛార్జింగ్ స్టేషన్‌ల నెట్‌వర్క్‌ను వేగవంతమైన వేగంతో విస్తరించింది, కేవలం ఒక సంవత్సరంలోనే 1,300 నుండి 5,000 వరకు పెరిగింది.దాని ఇవి-ఛార్జింగ్ నెట్‌వర్క్‌లో 95% ఫాస్ట్‌చార్జింగ్ స్టేషన్‌లతో కూడినది-పరిశ్రమలో అత్యధికం-కంపెనీ దేశంలోనే అత్యంత విశ్వసనీయమైన ఛార్జింగ్ నెట్‌వర్క్‌గా స్థాపనకు సాటిలేని పరిశ్రమ-ప్రధాన సమయమైన 96%తో హైస్పీడ్ ఎలక్ట్రాన్‌లను అందించడానికి సిద్ధంగా ఉంది.మాల్స్, పబ్లిక్ పార్కింగ్,కార్పొరేట్ పార్క్‌లు,హోటళ్లు, వంటి ప్రదేశాలలో సమర్థవంతమైన, శీఘ్ర ఛార్జింగ్ అనుభవాన్ని అందించడానికి వీలు కల్పించే ఏకైక సి వి పి ల మద్దతుతో టాప్-రేటెడ్ 480 కె డబ్ల్యూ ఛార్జర్‌లను అమలు చేయడంలో జియో -బిపి పరిశ్రమలో మొదటిది.పక్క సౌకర్యాలు. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణ.భారతదేశంలో ఇవి స్వీకరణను వేగవంతం చేయడంలో జియో -బిపి మార్గదర్శక పాత్రను పోషిస్తోంది. ఫాస్ట్-ఛార్జింగ్ స్టేషన్లలో అతిపెద్ద నెట్‌వర్క్ వాటా,ఇవి ఛార్జ్ ఇన్‌ఫ్రాలో వేగవంతమైన వృద్ధి,అత్యధిక విశ్వసనీయతతో, జియో-బిపి మిలియన్ల మంది భారతీయులకు బాగా ప్యాక్ చేయబడిన, డిజిటలైజ్డ్ ఛార్జింగ్ సొల్యూషన్‌ను అందిస్తోంది" అని అనంత్ ఎం.అంబానీ లాంచ్ సందర్భంగా చెప్పారు. .

# చాకలి ఐలమ్మ పోరాట పటిమను యువత ఆదర్శంగా తీసుకోవాలి

-రాచకొండ కమిషనర్ సుదీర్ బాబు




ఉప్పల్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిది)

భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటం చేసి, మహిళల్లో పోరాట స్ఫూర్తిని నింపిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట పటిమను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన రాచకొండ సి పి సుధీర్ బాబు ఈ రోజు రాచకొండ కమిషనరేట్ నేరేడుమెట్ లో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా సుధీర్ బాబు తో పాటు అధికారులు కార్యాలయ సిబ్బంది ఆమె చిత్రపటానికి నివాళు లర్పించారు.

# మండలంలో పెద్ద మంగళారం గ్రామంలో బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం

-చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

-మండల అధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి




మొయినాబాద్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)

బిజెపి పార్టీ సభ్యత నమోదు కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి. గ్రామంలో పర్యటించి సభ్యత నమోదు కార్యక్రమాన్ని సమావేశం ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి అధ్వర్యంలో ఈకార్యక్రమానికి బీజేపీ జాతీయ సంఘటన సహమంత్రి శ్రీ అరవింద్ మినన్. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి ,మాజీ శాసన సభ్యులు కెఎస్ రత్నం ,కంజర్ల ప్రకాష్ .జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ మదన్ మోహన్ గుప్తా, మండల ఇంచార్జ్ పల్లె శేఖర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ ఎస్ ప్రభాకర్ రెడ్డి ,మాజీ జిల్లా అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్ , జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్ ,మొర నర్సింహారెడి, పడమటి మోహన్ రెడ్డి, వీర రెడ్డి, ఎల్లేష్ గౌడ్ .కుండే గణేష్, సుదీంద్ర, శ్రీకాంత్ మాధవ రెడ్డి.శ్రీనువాస్ రెడ్డి, కోడిజుట్టు రత్నం.చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీపతి యాదవ్, రాజశేఖర్ రెడ్డి, రాజమల్లేష్, జె వెంకటేష్ ,చిట్టి, శోభ , శ్రీనివాస్ గౌడ్ ,మోకీలా వెంకటేష్ ,పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి, వన్నాడా శివ కుమార్, రాజు సాగర్ ,మధుసూదన్ ,గూడురు ప్రవీణ్ ,హన్మత్ రెడ్డి, మాదవరెడ్డి ,కొమురయ్య, వైభవ్ ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# రైతులకు శుభవార్త అక్టోబర్ 5న పీఎం కిసాన్ నగదు జమ

ఉప్పల్ 26 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)



పీఎం కిసాన్ సమన్ నిధి యోజన పథకం 18వ విడత డబ్బులను అక్టోబర్ 5న కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. ఈ రోజున ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రైతుల ఖాతాల్లోకి రూ.2 వేల చొప్పున నగదు జమ చేయనున్నారు.కాగా ఈ పథకం కింద రైతులకు కేంద్రం ఏటా రూ.6 వేల సాయాన్ని మూడు విడతల్లో అందిస్తోన్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం 2019లో ఈ పథకాన్ని ప్రారంభించింది. . జూన్ 18, 2024న, 17వ విడత జమ చేయబడింది. రైతులు బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ లింక్, ఈ కేవైసీ పూర్తి అయ్యాయో లేదో తప్పక చెక్ చేసుకోవాలి. పీఎం కిసాన్‌కు దరఖాస్తు చేసుకున్న రైతులకు ఈ కేవైసీ తప్పనిసరి. ఓటీపీ ఆధారిత ఈకేవైసీ. పీఎం కిసాన్ పోర్టల్‌లో అందుబాటులో ఉంది లేదా బయోమెట్రిక్ ఆధారిత ఈకేవైసీ కోసం సమీపంలోని సీఎస్‌సీ కేంద్రాలను సంప్రదించవచ్చు. పీఎం కిసాన్ పథకం యొక్క ప్రయోజనం ఏ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతుల ఆధార్ సీడెడ్ బ్యాంక్ ఖాతాలలో చేరేలా నిర్ధారించడానికి ఈ కేవైసీ ప్రవేశపెట్టబడింది. 18వ విడత నుండి రూ. 2,000 పొందడానికి, రైతులు ఈ క్రింది మూడు పనులను పూర్తి చేయాలి: ఈ కె వై సి పూర్తి చేయాలి. మీ బ్యాంక్ ఖాతాను ఆధార్‌తో లింక్ చేయాలి.

మీ భూమి రికార్డులను ధృవీకరించుకోవాలి.గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న పి ఎం కిసాన్ మొబైల్ యాప్"లో ముఖం ప్రమాణీకరణ ఫీచర్‌ని ఉపయోగించి రైతులు తమ ఇంటి నుండే సులభంగా పూర్తి చేయవచ్చు. ప్రత్యామ్నాయంగా, మీరు అధికారిక పి ఎం కిసాన్ వెబ్‌సైట్‌ను సందర్శించి, ఈ కే వై సి ఎంపికను ఎంచుకోవచ్చు. మీరు ఇబ్బందులు ఎదుర్కొంటే, మీ సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ లో సహాయం అందుబాటులో ఉంటుంది. పీఎం కిసాన్ నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) వ్యవస్థ ద్వారా బదిలీ చేయబడతాయి. మీ బ్యాంక్ ఖాతాను మీ ఆధార్ నంబర్‌తో లింక్ చేయడం చాలా అవసరం. మీరు పథకం కోసం దరఖాస్తు చేసుకున్నట్లయితే, ఈ కనెక్షన్‌ని ధృవీకరించి, డీ బి టీ ఎంపిక సక్రియం చేయబడిందని నిర్ధారించుకోండి లేకపోతే, రూ. 2,000 వాయిదా జమ చేయబడవు.

# 28 న నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవనికి రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



-ఏర్పాట్లను పర్యవేక్షించిన ఇంటెలిజెన్స్ ఎస్ పి రామకృష్ణ



ఉప్పల్ 26 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేయుచున్న సందర్భంగా ఇంటలిజెన్స్ సెక్యూరిటి వింగ్ ఎస్.పి రామకృష్ణ నల్సార్ యూనివర్సిటిలో ఏర్పాట్లను పర్యవేక్షించి సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన మేరకు సూచనలు అందించారు. ఈ నెల 28న నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి విచ్చేయున్న సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం నల్సార్ యూనివర్సిటీ లో నిర్వహిస్తున్న ఏర్పాట్లను డిసిపి కోటిరెడ్డితో కలసి ఇంటలిజెన్స్ సెక్యూరిటి వింగ్ ఎస్.పి రామకృష్ణ పర్యవేక్షించారు. సంబంధిత శాఖల అధికారులు నిర్వహిస్తున్న పనులను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు తెలియజేసారు. రోడ్ల మరమ్మత్తులు, రెడ్ కార్పెట్లు, నిరంతరాయ విద్యుత్తు, పుష్పలంకారణ, వైద్య శిబిరాలు, అంబులెన్సు, సీటింగ్, మొబైల్ టాయిలెట్స్, పాసులు వంటి ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేస్తుకుంటూ సకాలంలో పనులు పూర్తి చేయాలని ఎస్.పి. తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, అర్ అండ్ బి, పోలీసు, వైద్య, విద్యుత్తు, పర్యాటక శాఖల, పౌర సంబంధాలు, అధికారులు, పాల్గొన్నారు

# వర్షాలకు కూలిన ఇల్లును పరిశీలించిన అధికారులు

-ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బ్యాగరి అంజమ్మ వేడుకోలు..

రాజాపూర్ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి ):-



గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల వల్ల రాజాపూర్ మండలంలోని కుచ్చరకల్ గ్రామ 3వ వార్డుకు చెందిన బ్యాగరి అంజమ్మ ఇల్లు కూలిపోయింది. దీంతో గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో ఎమ్మెల్యే ఆదేశానుసారం గురువారం మండల ఆర్ఐ మంజుల, గ్రామపంచాయతీ కార్యదర్శి మంగమ్మ కూలిపోయిన ఇల్లును పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఇల్లు కూలి చాలా నష్టపోయానని.. ప్రభుత్వపరంగా ఆదుకుని సహాయం అందించాలని బ్యాగరి అంజమ్మ అధికారులను వేడుకుంది. కూలిన ఇల్లును పరిశీలించిన వారిలో.. నాయకులు నాగిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, కుమ్మరి వెంకటయ్య, మోటె సత్తయ్య, బోయ శ్రీనివాస్, చీమల శివకుమార్, అనుపూరి రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి కేంద్రాలే ప్రజా ఆరోగ్య కేంద్రాలు చౌదర్ పల్లి లో అంగన్వాడీ కేంద్రంలోని పోషణ మాస మహోత్సవాలు





-అంగన్వాడీ టీచర్ నిర్మల

-గ్రామపంచాయతీ కార్యదర్శి మహేందర్

(ప్రజా జ్యోతి సెప్టెంబర్26/ తలకొండపల్లి)

మండల పరిధిలోని గురువారం చౌదర్ పల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో పోషణ మాసోత్సవ కార్యక్రమాలను అంగన్వాడీ సెంటర్లలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ నిర్మల మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లో ఐసీడీఎస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు పౌష్టికాహారంపై మినిట్స్, ఆకుకూరలు,పండ్లు, కూరగాయలు,బెల్లం, పాలు,గుడ్లు,ప్రతిరోజూ తినే ఆహారంలో సమతుల ఆహారం ఉండేలా చూసుకోవాలని వివరించారు. పోషణ మాసోత్సవాల్లో మహిళా సాధికారిక గురించి తల్లులందరికీ సరైన పోషకాహారం,సమతుల ఆహారం,చిరుధాన్యాలు, ఆకుకూరలు తీసుకోవాలని జాగ్రత్తలను తెలియజేశారు.పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత,పిల్లల పెరుగుదల కుంటు పడితే జరిగే అనర్థాలు,తీవ్ర లోప పోషణకు సంబంధించి వివరాలను గర్భిణిలు, బాలింతలు,మహిళలకు తెలిపారు.అనంతరం గర్భిణీలు,బాలింతలు, మహిళలు పౌష్టికాహారం తీసుకుంటామని అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మహేందర్,ఆశ వర్కర్ మాధవి,కాలె శేఖర్,రాజు,ఆయా వరలక్ష్మి,గర్భిణీ స్త్రీలు లక్ష్మీ, శ్వేత,లత,సంతోష, మహిళలు లక్ష్మమ్మ, శ్రీశైలమ్మ,శివనీల, మంజుల,పూజ, పద్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ కార్డియాలజిస్ట్ అవార్డు-24కు కృష్ణ మాలకొండరెడ్డి ఎంపిక

ముషీరాబాద్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :



తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28న యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ ఓయూలో ప్రపంచ గుండె పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కార్డియాలజీ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ మాలకొండరెడ్డికి 'ద బెస్ట్ కార్డియాలజిస్ట్ అవార్డు-2024' రాష్ట్రం నుంచి ఒక్కరిని ఎంపిక చేసినట్టు టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొ.కృష్ణ మాలకొండ రెడ్డి గత 25 సం.లుగా సీనియర్ కార్డియాలజిస్ట్, కార్డియాలజిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులుగా, లైఫ్ మెంబర్ ఐఎంఎ, జాతీయ, అంతర్జాతీయ మెడికల్ జనరల్ లో 50 పైగా ఆర్టికల్స్ ప్రచురించబడ్డాయి. సీనియర్ కార్డియాలజిస్ట్ కన్సల్టెంట్ అపోలో హాస్పిటల్ జూబ్లీహిల్స్ లో ఎన్నో అవార్డులను అందుకున్నారు.

# చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో యుద్ధ ప్రాతిపదికన తరగతి గదుల పనులు

-కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



ఉప్పల్ 26 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల ఇటీవల ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నర్సింహారెడ్డి కి చిల్కానగర్ డివిజన్లోని ఎంపీపీస్ ప్రభుత్వ పాఠశాలలలో అదనపు తరగతి గదుల గురించి వినతి పత్రం ఇచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన స్పందిస్తూ ఈరోజు చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలకు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి డిఇ బుగ్గయ్య గౌడ్ మరియు వారి సిబ్బంది విచ్చేసి పాఠశాలకు తరగతి గదుల సంబంధించిన కొలతలను తీసుకోవడం జరిగింది. వెంటనే ప్రతిపాదనలు పూర్తి చేసి నూతన తరగతు గదులు పనులు పూర్తయ్యే విధంగా ఏర్పాటు చేస్తానని చెప్పడం జరిగింది.కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేకంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి అదేవిధంగా డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నరసింహ రెడ్డికి చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాల అదనపు తరగతి గదుల సమస్య పై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ఆదేశాలతో బస్టాండ్ స్థల పరిశీలన

-స్థలాన్ని పరిశీలించిన డిపో మేనేజర్



యాచారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ మాల్ మార్కెట్ లో గల బస్టాండ్ స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. మేనేజర్ మాట్లాడుతూ బస్టాండ్ స్థల విషయమై ఎలాంటి అభ్యంతరం లేకుండా గ్రామపంచాయతీ ద్వారా గ్రామసభ నిర్వహించి తీర్మానం చేసి స్థలాన్ని డిపో అధికారులకు అప్పగించాలని సూచించారు. స్థల అప్పగింతతో ప్రజల సౌకర్యార్థం త్వరలోనే బస్టాండ్ బిల్డింగుతో పాటు షాపింగ్ మాల్స్ అందుబాటులోకి తీసుకొచ్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, నియోజకవర్గ ఓబీసీ ప్రధాన కార్యదర్శి పొలమోని రామలింగం, డిపోకు చెందిన అధికారులు ఇతరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట పంథా అందరికీ ఆదర్శం

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మల్రెడ్డి అభిషేక్ రెడ్డి
- ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



యాచారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):

తెలంగాణ వీరవనిత, సాయుధ పోరాట నిప్పు కణిక చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు గురువారం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఐలమ్మ జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్రెడ్డి అభిషేక్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐలమ్మ ఆధిపత్య పెత్తందారుల విధానాలను వ్యతిరేకిస్తూ ఎన్నో పోరాటాలు చేసిన దీర వనిత అంటూ కొనియాడుతూనే భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దొరల పెత్తనాన్ని ఎదిరించిన ధీశాలి, రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత అన్నారు. బడుగులను ఆదుకోవడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆమె పోరాట పంథా అందరికీ ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, నాయకులు రమావత్ శ్రీనివాస్ నాయక్, అమృత సాగర్, ఉప్పల భాస్కర్, రజక సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## ఏఎంసి డైరెక్టర్లను సన్మానించిన బిజేఆర్ కాలనీవాసులు



చేవెళ్ల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లను మల్లేష్, సత్యనారాయణ ను చేవెళ్ల బిజేఆర్ కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కందడ మాణిక్యం, పొట్ట నరసింహులు, అశోక్, సురేష్ బాబు, యాదయ్య, శ్రీనివాస్, పట్నం నర్సింలు, బుచ్చయ్య, రాజ్ పల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల కోసం హస్తం నేతల ఆరాటం

**-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేసులో నల్ల ప్రభాకర్ రెడ్డి**

శామీర్ పేట్, సెప్టెంబర్ 27,(ప్రజాజ్యోతి)



హస్తం నేతలు ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు. పది సంవత్సరాలుగా పదవులు లేక డీలా పడిన నాయకులు, కార్యకర్తలు నామినేటెడ్ పదవులు దక్కించుకోవడంలో పోటీ పడుతున్నారు. త్వరలోనే నామినేటెడ్ పదవులు వస్తాయన్న కొత్త ఆశతో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టాలలో ఉన్న సమయంలో పార్టీకి అండగా నిలిచి ప్రజల తరపున పోరాటం చేసిన నేతలు ప్రభుత్వ నామినేటేడ్ పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం ఉమ్మడి శామీర్ పేట్ మండలంలో పోటీ పడుతున్న ఇద్దరు నేతలూ బీసీ వర్గానికి చెందిన వారు కావటంతో వారిలో ఒకరికి చైర్మన్ పదవి ఇవ్వటానికి పార్టీ పెద్దలు యత్నిస్తున్నారు. అదే జరిగితే గనుక వైస్ చైర్మన్ పదవి మాత్రం రెడ్డి సామాజిక వర్గ నేత కు కట్టబెట్టేందుకు పార్టీ పెద్దలు సుముఖంగా ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ నేపథ్యంలో ముందు నుండీ కాంగ్రెస్ పార్టీ కి వెన్నంటే నిలిచిన మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామానికి చెందిన నల్ల ప్రభాకర్ రెడ్డి మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి పై ఆశలు పెట్టుకున్నాడు.తాను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కష్టపడ్డానని..తాను కష్టపడి పనిచేసిన విషయాన్ని పార్టీ పెద్దలు గుర్తించాలన్నారు. పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు నామినేటెడ్ పదవి దక్కుతుందని, ఈసారి తానే మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి కి అర్హుడని నల్ల ప్రభాకర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రతిభా ప్రశంసా పత్రం అందుకున్న దార్ల.అక్షిత

అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)

ప్రతిభ అనేది ఒకరి సొత్తు కాదు.కొందరు ఒక్కో రంగంలో తమ ప్రతిభను కనబరుస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తారు.కొందరు చిన్నారులు చదువులో రాణిస్తూనే ఇతర రంగాల్లో తమ అత్యద్భుత ప్రతిభను కనబరుస్తారు.ఆ కోవకు చెందిన చిన్నారే దార్ల.అక్షిత. హయత్ నగర్ కు చెందిన ఈ చిన్నారి విద్యాభ్యాసంలో ఎంతో చురుకుగా ఉంటూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుంది.ఐదవ తరగతి విద్యనభ్యసిస్తున్న దార్ల.అక్షిత గురువారం హైదరాబాద్ న్యూ నాగోల్ కాలనీ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు సాహిత్య రంగంలో పాఠ్య పఠనం ప్రక్రియలో అత్యద్భుత ప్రతిభ కనబరిచినందుకు ఆ చిన్నారికి ప్రతిభా ప్రశంసా పత్రాన్ని చిమ్మపూడి ఫౌండేషన్ నిర్వాహకుల చేతుల మీదుగా పాఠశాల అధ్యాపకుల సమక్షంలో దార్ల.అక్షిత కు అందజేసి అభినందించడం జరిగింది.నాటి మున్సిపల్ ఐటీ శాఖ మాత్యులు కేటీఆర్ అభినందనలు అందుకుంది చిన్నారి దార్ల.అక్షిత.ఈ సందర్భంగా చిమ్మపూడి ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాల్లో ప్రతిభను చాటుతూ ముందుకు సాగాలన్నారు. ప్రతిభ ఉండి వెలుగులోకి రాని





విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించి వారి ప్రతిభను ప్రపంచానికి చాటడమే తమ చిమ్మపూడి ఫౌండేషన్ లక్ష్యం అన్నారు.

# ఈ నెల 27న చలో హైదరాబాద్ విద్యార్థి మహా గర్జన జయప్రదం చేయండి

**-ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి:**

ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):

ఈ నెల 27న చలో హైదరాబాద్ విద్యార్థి మహా గర్జన సభను జయప్రదం చేయమని ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరుణ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచిన రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యారంగంలో అనేక సమస్యలు పేరకపోతున్నాయి తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించాలి మరియు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా 8225 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయి, బకాయిలు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సత్వరమే దీనికి పరిష్కారం చూపాలని కోరారు. అద్దె భవనంలో ఉన్న గురుకులాలు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని సూచించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటింగ్ చార్జీలు పెంచాలన్నారు. యూనివర్సిటీలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ లను నియమించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈనెల 27వ తేదీన విద్యార్థి మహా గర్జన ఇందిరా పార్క్ వద్ద జరగనునందున విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# గంజాయి సేవిస్తూ పోలీసులకు పట్టుబడ్డ యువకులు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్26 (ప్రజాజ్యోతి):

గంజాయి సేవిస్తుండగా ముగ్గురు యువకులను అరెస్టు చేసిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇబ్రహీంపట్నం త్రిశక్తి నగర్ బ్రిలియంట్ స్కూల్ వెనక ఇంట్లోనే బి వంశీధర్(24),సి కృపాకర్ రెడ్డి (24),పి నితిన్ సాయి(24) అనే ముగ్గురు యువకులు గంజాయి సేవిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు.అయితే వీరు సేవించడమే గాక దూల్పెట్ నుండి పెద్దమొత్తంలో కొనుగోలు చేసి ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లోని విద్యార్థులకు అమ్మకాలు కూడా జరుపుతారని తెలిపారు.వీరి వద్ద 100 గ్రాముల గంజాయి,3 స్మార్ట్ ఫోన్లను,ఒక ప్యాషన్ ప్రో బైక్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని రిమాండ్ విధించినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.



# కాడారం విద్యాసాగర్ పోరాటం మరువలేనిది

**– ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కాడారం విద్యాసాగర్ కు ఘన నివాళి**

**చేవెళ్ల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ పులే విగ్రహాల వద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కాడారం విద్యాసాగర్ 2వ వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... కారంచేడు, చుండూరు ఉద్యమాలలో చాలా చురుగ్గా పాల్గొని, యువతకు మార్గదర్శకమయ్యారు. ఒకవైపు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ, సమ సమాజం కోసం మహత్తర పోరాటం చేశారన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బుద్దనోళ్ల కృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి యంజాల వినోద్, చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు యాదగిరి, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, షాబాద్ మండల అధ్యక్షులు సిరిసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కోఠి ఉమెన్స్ కాలేజీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు ఖరారు

**-సీఎం రేవంత్ రెడ్డి**



**ఉప్పల్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిది)**

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాటానికి స్ఫూర్తిగా కోఠి ఉమెన్స్ కాలేజీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చాకలి ఐలమ్మ కాలేజీగా నామకరణం చేశారు. ఈనెల 26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకున్నారు. అయితే నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ పిలుపుమేరకు, హైదరాబాద్ రాజ్యంలో మహిళలకు విద్యతో సాధికారత కల్పించాలనే లక్ష్యంతో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ ఈ కాలేజీని 1924లో స్థాపించారు.

# రాష్ట్రం లో బీజేపీ అధికారం లోకి వస్తే ఓబీసీ నే ముఖ్య మంత్రి



**-నారాయణగూడ బిసి కులసంఘాల ఐక్యత రౌండ్ టేబుల్**

**-మేడ్చెల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్**

**ఉప్పల్ 26 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)**

నారాయణగూడలో బీసీ కుల సంఘాల ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆర్ కృష్ణయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నేను కూడా ఆయనతోపాటు ఎమ్మెల్యేగా ఉన్నాను. నేను విద్యార్థిగా ఉన్నప్పుడు నాకు హాస్టల్స్ సీటు ఇప్పిచ్చింది కృష్ణన్ననే. హాస్టల్లో నెలకు 40 రూపాయలు ఇచ్చేది. కట్టెలతో కాలిచిపెట్టిన పురుగుల అన్నం, నీళ్ళ చారు మా భోజనం. మా ముఖాలు ఎప్పుడూ వాడిపోయి ఉండేవి. చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాకు అన్నం కావాలని ఆయన మీటింగ్ లో ప్లేట్లు పట్టుకొని కొడితే పోలీసులు మమ్మల్ని తీసుకెళ్లి కొట్టారు. ఇవన్నీ ఎందుకు చెప్తున్నానంటే నాకు ఊహ తెలిసినప్పటి నుంచే ఉద్యమాలు, కొట్లాటలు, పోరాటాలు చేసాము. పోరాటానికి ఎల్లప్పుడూ నా మద్దతు ఉంటుంది. అనగారిన వర్గాల హక్కుల కోసం కొట్లాడే సంఘానికి పోరాటాలకి సంపూర్ణ మద్దతు ఉంటుంది. కృష్ణన్న నిన్న మళ్ళీ రిజైన్ చేశారు. పార్టీలలో ఇమడలేకపోతున్నారు. కచ్చితంగా మా వాయిస్ ఇది అని పార్టీలలో చెప్పలేకపోతున్నారు. అది సంఘాలతో మాత్రమే సాధ్యమవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే రిజర్వేషన్లు తేల్చాలని చేస్తున్న డిమాండ్ కు నా సంపూర్ణ మద్దతు అందజేస్తున్నాను. పార్టీ అంతర్గత నియామకాల్లో కూడా రిజర్వేషన్లు పాటించాలని కోరుతున్నారు. బిజెపి గురించి మీకు తెలుసు కేంద్రంలో 27 మంది ఓబీసీ మంత్రులను చేసింది నరేంద్ర మోడీ ప్రభుత్వం. 12 మంది ఎస్సీలు, ఎనిమిది మంది ఎస్టీలు, ఐదు మంది మైనారిటీలు మంత్రులయ్యారు. 60% కంటే ఎక్కువ మంది కేంద్ర క్యాబినెట్లో అనగారిన వర్గాలవారను మంత్రులను చేసిన ఘనత బిజెపిది. స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ గడ్డమీద నిలబడి ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఓబీసీని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటన చేశారు. ఇది బిజెపి లైన్. తెలంగాణ రాష్ట్రం బలహీనవర్గాల రాష్ట్రం. జనగణన సంపూర్ణంగా జరగాలి. కులాల లెక్క తేల్చాలి. వాటి పరంగా రిజర్వేషన్ ఇస్తే కోర్టులు కూడా అభ్యంతరం చెప్పవు అనడానికి తమిళనాడు రాష్ట్ర రిజర్వేషన్లు ఉదాహరణ. కులం దాస్తే దాగేది కాదు. చెప్పుకోవడానికి సిగ్గుకు పడేది కాదు. కులం ఉంది అనేక కులాలు 77 సంవత్సరాల తర్వాత కూడా ఎస్టీల్లో బీసీల్లో కలపాలని డిమాండ్ వస్తుంది. ఆర్ కృష్ణయ్య కి నా అభినందనలు. అణగారిన జాతుల హక్కుల కోసం మీరు చేస్తున్న పోరాటానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుంది.ఎవరైనా ఒక సంఘం నాయకుడుగా చేయగలిగినంత ఇంపాక్ట్ ఒక పార్టీ నాయకులుగా చేయలేము.




# హైడ్రా నెక్స్ట్ టార్గెట్ రాజేంద్రనగర్



**ఉప్పల్ 26( ప్రజాజ్యోతి ప్రతినిధి)**

సంగారెడ్డి జిల్లాలో కూల్చి వేతలు ప్రారంభిస్తూనే మరోవైపు మూసీ పరివాహక ప్రాంతాలను పరిశీలించారు ఉప్పల్ ఎమ్మార్వో. చైతన్యపురి డివిజన్ లోని సత్యనగర్ లోని కట్టడాలను పరిశీలిం చేందుకు రావడంతో స్థాని కులు నిరసనకు దిగారు. రాజేంద్రనగర్, గండిపేట పరిధిలోని గంధంగూడ, బైరాగిగూడ ప్రాంతాల్లోనూ, మూసీ పరివాహక ప్రాంతం లోని అక్రమ నిర్మాణాలను మార్కింగ్ చేస్తున్నారు గండిపేట రెవెన్యూ సిబ్బంది.మూసీ రివర్ బెడ్ లో ఉన్న నిర్మాణాలను రెవెన్యూ అధికారులు పరిశీలిస్తు న్నారు. వాటిని మార్క్ చేస్తున్నారు. ఉదయమే ప్రారంభించిన ఈ సర్వేకు సంబంధించి అనేక ప్రాంతా ల్లో నిరసనలు వ్యక్తమ వుతున్న పరిస్థితి ఉంది. ప్రధానంగా రామంతపూర్, నాగోల్ చైతన్యపురి ప్రాంతంలో ఉండే సత్య నగర్ ఏరియాలోని కాలనీ వాసుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వస్తోంది. అక్కడ ఉండే జైనప్రియ అపార్ట్ మెంట్ వాసులు తమ నివాసం ఎక్కడ కూడా మూసీలో లేదని, అయినా ఎందుకు మార్క్ చేస్తున్నారు అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కడే పరిసర ప్రాంతాల్లో ఉండే మరికొన్ని ఇళ్లకు కూ డా మార్కింగ్ చేయడంపై అక్కడి నివాసితులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

# ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే

-మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూ చేతుల మీదుగా అందజేత

-పాల్గొన్న మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్



ఉప్పల్ 26 ప్రజా జ్యోతి ప్రతినిది)

ఎంబీబీఎస్ విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే నీ అభినందించిన జిల్లా కలెక్టర్, ఎంపీ చిలుక నగర్ డివిజన్ కి చెందిన సత్యనారాయణ కుమార్తె బిట్ట కీర్తన కామినేని అకాడమీ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఎల్ బి నగర్ లో ఎంబీబీఎస్ 2 వ సంవత్సరం చదువుతుంది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బీ ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 60,000/- రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీ అర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్నంలో ఘనంగా వీర నారి ఐలమ్మ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):

పట్నంలో ఘనంగా వీర నారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో ఘనంగా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కనుగుల మహేష్ పూల మల వేసి నివాళ్లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నవాబులకు, జమీందారులకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చింతకింద జంగయ్య,రవణమోని రాజు, సైదులు,అజయ్,మధు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు స్వయం ఉపాధి రంగంలో రాణించాలి





- ఎన్ సిఎఫ్ టి ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ ను సందర్శించిన మోడల్ స్కూల్ విద్యార్థులు

చేవెళ్ల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):

చేవెళ్ల తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల విద్యార్థులు స్వయం ఉపాధి కల్పించే ఒకేషనల్ కోర్సులో భాగంగా ఇంటర్ విద్యార్థులు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సన్ సిటీలోని ఎన్ సిఎఫ్ టి ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ ను విజిట్ చేశారు. ఈ కోర్సులో భాగంగా విద్యార్థులు ఫ్యాషన్ డిజైన్ కి సంబంధించిన మెలకువలను ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ ఉపాధ్యాయులు కృష్ణ ఇలా వివరించారు. ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో మెరుగైన ఉపాది అవకాశాలు ఉన్నాయన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు స్థిరపడాలంటే స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సాధించాలన్నారు. విద్యార్థులు ఫ్యాషన్ డిజైనింగ్ లో పట్టు సాధిస్తే స్వతహాగా భవిష్యత్ లో ఇన్స్టిట్యూట్ ఏర్పర్చుకొని బిజినెస్ రంగంలో అడుగు పెట్టోచన్నారు. విద్యార్థులు స్వయం ఉపాధి రంగంలో రాణించాలంటే స్వశక్తిని కూడగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయురాలు నర్సింగమ్మ ఇన్చార్జి ఉపాధ్యాయులు వినోద్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి చట్టాలపై అవగాహన తప్పనిసరి





- జిల్లా సీనియర్ జడ్జి సవిత

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

అన్యాయాలు, అక్రమాలు, అరాచకాల నుంచి కాపాడుకునేందుకు భారత రాజ్యాంగం అనేక హక్కులు, రక్షణ కల్పించిందని, ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ మంచి అలవాట్లు, విద్యతోపాటు చట్టాలపై కూడా అవగాహన పెంచుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సవిత అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి సవితమాట్లాడుతూ....బాల బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మవిశ్వాసంపెరుగుతుందన్నారు. 14- 18 ఏళ్ల పిల్లలు మాకు అన్ని తెలుసు అనే భావనలో ఉంటారని.. ఇది సరికాదన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే నిజాలు గ్రహించాలన్నారు. మంచి ప్రవర్తన కలిగిన విద్యార్థులు జీవిత లక్ష్యాలను సాధించగలరన్నారు. విద్యార్థులు తమకు జరిగిన అన్యాయాలను సమాచారం ఇస్తే పోలీసులు రక్షించి సహాయం చేస్తారన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని రానున్న పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా విద్యార్థులు తమవంతుగా బాధ్యతాయుతంగా చదవాలని గుర్తు చేశారు. విద్యార్థులు చిన్నతనం నుండి పోటీ తత్వాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు.ఫోక్సు చట్టం, బాలల చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులుమధుసూదన్రావు, శ్యాంప్రసాద్రావు, భవాని భాయ్, రాంచందర్, ఖాజా అబ్దుల్ రహీమ్, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, ప్రిన్సిపల్ రాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మాజీ సర్పంచ్



కల్వకుర్తి సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి ):

కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన కాసోజు అలివేలమ్మ అనే మహిళ అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ గుమ్మకొండ జిల్లెల్ల రాములు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తక్షణ సహాయంగా 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కూతురు వసంతకు అందజేశారు. రాబోయే రోజుల్లో వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కుమ్మగోని రవి గౌడ్, వైస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎముక రవి, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు మహేందర్, మాజీ వార్డ్ మెంబర్ మౌనిక, మల్లయ్య ,నాయకులు వడ్ల శివ, పేరుమల్ల శ్రీశైలం, ఎముక రాము ,మదన శ్రీను ,ఎముక గణేష్, రామస్వామి ,పరిచరాములు, డొక్కా శ్రీశైలం, తోటపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వట్టెం పంప్ హౌస్ నీటి తోడివేత పూర్తి







**-విద్యుత్ పనుల కోసం 62 కోట్లు మంజూరు**

**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 26 సెప్టెంబర్**

వట్టెం రిజర్వాయర్లో నీటి తోడివేత పూర్తి అయిందని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచిపూడి రాజేష్ రెడ్డి అన్నారు.గురువారం వట్టెం పంప్ హౌస్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద జలాలు రావడం వల్ల రెండు వారాల క్రితం మొత్తం హౌస్ మునిగిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రుల సహకారంతో ఇంజనీర్లు వేగంగా చర్యలు తీసుకోవడం వల్ల కొద్ది రోజుల్లోనే పంప్ హౌస్ లో 30 ఫీట్లకు పైగా నీటిని తోడి వేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం పంప్ హౌస్ లో మోటార్లను ఇతర పరికరాలను శుభ్రం చేయించే పనులు జరుగుతున్నాయని ఈ పనులు వచ్చే 15 రోజుల్లో పూర్తి అవుతాయని అప్పటివరకు మోటార్లు డ్రై మరియు రన్ కు సిద్ధంగా ఉంటాయని ఆశ భావం వ్యక్తం చేశారు.నీళ్లలో మునిగిపోవడం వల్ల మోటార్లకు ఇతర పరికరాలకు ఎలాంటి నష్టం కలగలేదని ప్రతిపక్షాలు పంప్ హౌస్ మునకను రాజకీయం చేసేందుకు ప్రయత్నించాయని విమర్శించారు. రెండు వారాల వ్యవధిలోనే నీటి తోడివేతను చేపట్టడం జరిగిందని దీనికి కారణమైన ఇంజనీర్లు,ఇతర సిబ్బంది,కార్మికులను ఎమ్మెల్యే ప్రశంసించారు.పంప్ హౌస్ రన్నింగ్ కు కావలసిన విద్యుత్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో 62 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని వీలైనంత త్వరగా వట్టెం రిజర్వాయర్ రైతులకు,ప్రజలకు అందుబాటులోకి వస్తుందని,తప్పుదోవ పట్టించే మాటలను ఎవరు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చర్యలు తీసుకుంటామని అన్నారు.

# పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా







**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 26 సెప్టెంబర్**

పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల సమస్య లను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అదనపు గది నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పాఠశాలలలో నెలకొన్న సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తానని అన్నారు.అనేక గ్రామాలలో పాఠశాల భవనాలు శిధిలావస్థలో ఉన్నాయని నూతన భవన నిర్మాణాలకు ముఖ్య మంత్రితో మరియు జిల్లా కలెక్టర్ మంత్రుల సహకారంతో అత్యధికంగా నిధులను తీసుకువచ్చి తన హయాంలోనే పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకువస్తానని అన్నారు. విద్యార్థులు ఇష్టం తో చదివి విద్యలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్పీ ఆఫీసును తనిఖీ చేసిన డి ఐ జి ఎల్ ఎస్. చౌహాన్



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 26 సెప్టెంబర్**

నాగర్ కర్నూల్ జిల్లా పరిధి లోని పెద్దకొత్త పల్లి,కొల్లాపూర్ పోలీస్ స్టేషన్ లతో పాటు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని జోగులాంబ గద్వాల్ జోన్ డి ఐ జి ఎల్ ఎస్.చౌహాన్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అధికారులు మంచి పేరు తెచ్చేలా పనిచేయాలని ప్రతి వ్యక్తికి న్యాయం జరిగేలా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ తోపాటు అడిషనల్ ఎస్పీలు సిహెచ్.రామేశ్వర్,టిఏ.భరత్, నాగర్ కర్నూల్ సబ్ డివిజన్ కు సంబంధించిన సీఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



అచ్చంపేట సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి )

అచ్చంపేట మండలంలోని చెన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగయ్య గౌడ్ అకాల మరణం చెందారు. విషయాన్ని తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గురువారం వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి 5 లక్షల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి ):**



అచ్చంపేట మండలంలోని గుంపన్ పల్లి గ్రామానికి చెందిన చందు నాయక్ కుమార్తె అనారోగ్యానికి గురికాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన 5 లక్షల రూపాయల ఎల్ ఓ సి ని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బాధిత వ్యక్తికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఎల్వోసి ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి, అంతటి మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



(ప్రజా జ్యోతి)వంగూర్ సెప్టెంబర్ 26

మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమైన వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా వంగూరు మండల%శీ%లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. భూమి కోసం,భుక్తి కోసం బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం సాయుధ పోరాటమైతే అందులో తెలంగాణ నిప్పుకణికగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ వెట్టిచాకిరీ విముక్తి కోసం కొంగు బిగించి ఉద్యమంలోకి దూకి భూస్వాములకు వణుకు పుట్టించిందన్నారు. బహుజన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచి భూస్వాములతో పోరాడి అమరురాలైంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వ కృష్ణయ్య బండపల్లి శివరాములు రజక సంఘం అధ్యక్షుడు లట్టుపల్లి మురళి రాజు సాయిలు ఎల్ల గౌడు కృష్ణ పగిళ్ల సత్యం గ్రామ రజక సంఘం నాయకు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఆట వస్తువులు, కుర్చీల వితరణ



ప్రజా జ్యోతి :- చిన్నంబావి, 26 సెప్టెంబరు

చిన్నంబావి మండల పరిధిలోని వెలగొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన వనపర్తి స్కాలర్స్ కాలేజి యజమాని నాగేశ్వర్ రెడ్డి మరియు ఆయన సతీమణి శ్రీలత పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులను అందించారు. నాగేశ్వర రెడ్డి తండ్రి కీ.శే. బూజల చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం 3000/- రూపాయల విలువగల ఆటవస్తువులను పాఠశాలకు వితరణ చేశారు. అదేవిధంగా వెలుగొండ గ్రామానికి చెందిన అదే పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీ మల్లికార్జున సప్లయర్స్ యజమాని దేగ మల్లికార్జున్ కూడా దాదాపు రూ. 5000/- విలువైన 10 కుర్చీలను పాఠశాలకు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే విద్యాభివృద్ధికి తోడ్పడినందుకు ఉపాధ్యాయులు, గ్రామస్తులు దాతలను అభినందించారు. ఇటీవలనే వేరే గ్రామం నుండి పాఠశాలకు కాలినడకన వస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు సైకిల్ ఇప్పించడం, మళ్ళీ అతితక్కువ సమయంలోనే దాతలు ఇలా సహకరించడం మంచి విషయమని, పాఠశాలకు ఇదొక శుభ పరిణామమని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఎ పి సి ఛైర్మన్ ఇందిర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు విష్ణు వర్ధన్, కరుణాకర్ రెడ్డి, జ్యోతి, శ్రీదేవి, సుజాత, మరియు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి

- ప్రభుత్వం పేరు మార్పుపై పునరాలోచన చేయాలి
- జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):

తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు తొలగించి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు మార్పు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి జిల్లా సమీకృత భవన కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని తెలుగు రాష్ట్రం కోసం 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించిన పొట్టి శ్రీరాములు పేరును ప్రభుత్వం యూనివర్సిటీకి పేరును ఎలా తొలగిస్తుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సురవరం ప్రతాపరెడ్డి పేరు యూనివర్సిటీకి పెట్టాలని నిర్ణయానికి తాము వ్యతిరేకం కాదని ఏదైనా ఇతర యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరును పెట్టాలని తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వ్యక్తి పేరు మార్చడం సబబు కాదని అన్నారు. పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ కోసం ప్రాణత్యాగం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి పేరు తెలుగు యూనివర్సిటీకి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. యూనివర్సిటీ పేరు మార్పు ప్రభుత్వం విరమించుకోకుంటే మున్ముందు రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కల్వ రాజయ్య, ప్రధాన కార్యదర్శి దాచా లక్ష్మీనారాయణ, కోశాధికారి ఎలిసెట్టి విజయకుమార్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రత్యేక జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు గుంత మౌనిక, రాష్ట్ర రైస్ మిల్లర్స్ కోశాధికారి రమణ, వనపర్తి కాంగ్రెస్ నాయకులు ఎస్ ఎల్ ఎన్ రమేష్, రైస్ మిల్లర్ అంగడి నరేందర్, మండల అధ్యక్షులు ఇతర ఆర్యవైశ్య నాయకులు మహిళా నాయకులు చవ్వా పండరయ్య లగిశెట్టి వెంకటస్వామి, పాల్గొన్నారు.

# ఎక్సైజ్ సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకోవాలి

- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



వనపర్తి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):

వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ ఆదర్శ సురభిని ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ.. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గత మూడు నెలల నుంచి కార్యాలయానికి రాకుండా, విధులకు హాజరుకాకుండా ఇంటి వద్దకే హాజరు రిజిస్టర్ మరియు ఫైల్స్ తెప్పించుకొని సంతకాలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ జీతం తీసుకుంటున్నాడని అన్నారు. జిల్లా ఎక్సైజ్ కార్యాలయం కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే ఉందని, ఏ అధికారి వస్తున్నాడో... ఏ అధికారి రావడం లేదో చూసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్ పై ఉందన్నారు. కల్లు లైసెన్స్ దారులను మరియు వైన్ షాప్ యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా ఉద్యోగులను సైతం వేధిస్తున్నట్లు ప్రభువినయ్ పై ఆరోపణలు ఉన్నాయన్నారు. సూపరింటెండెంట్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకొని, ప్రజలకు అందుబాటులో ఉండే అధికారిని నియమించాలని కోరారు. జిల్లా ఎక్సైజ్ అధికారుల తీరుపై మంత్రి జూపల్లి కృష్ణారావుని మరియు ఎక్సైజ్ కమిషనర్ ని కలిసి ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి నాయకులు అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ గౌడ్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందాలి



-ఎంపీ డాక్టర్ మల్లురవి

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి:సెప్టెంబర్ 26

ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత అధికారులదేనని,ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు చొరవ చూపాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు,దిశా కమిటీ చైర్మన్ డాక్టర్.మల్లు రవి అన్నారు.గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని సమావేశ భవనం అభివృద్ధి సమన్వయ పరిరక్షణ కమిటీ (దిశ)సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మల్లు రవి మాట్లాడుతూ



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమం కోసం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని అన్నారు.

# పచ్చని మొక్కలతోనే భవిష్యత్ తరాలకు భరోసా

**-రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**

**మెదక్ (ప్రజాజ్యోతి ) 25, సెప్టెంబర్,**

వనమహోత్సవంలో నాటిన ప్రతి మొక్కనూ రక్షించాలని రాష్ట్ర అటవీ దేవాదాయ ,ధర్మాదాయ ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.గురువారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములను చేయాలని కోరారు.పచ్చటి మొక్కలతోనే భవిష్యత్తు తరాలకు భరోసా వస్తుందన్నారు. వనాలు పెంచే ఉద్దేశంతో సమూహంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వనమహోత్సవం అంటారని తెలిపారు మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వనమహోత్సవాన్ని చేపడతారన్నారు. ఈ కార్యక్రమం లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు,మెదక్ ఎంఎల్ఏ రోహిత్ రావు,నర్సాపూర్ ఎంఎల్ఏ



సునీత లక్ష్మారెడ్డి,ఎంఎల్ సి షేరి సుభాష్ రెడ్డి, ఎంఎల్ సి యాదవరెడ్డి,ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ,కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, డిఎఫ్ఓ జోజి ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుల అమరత్వమే తెలంగాణ చరిత్ర

**-రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**

**మెదక్ (ప్రజాజ్యోతి )**

తెలంగాణ చరిత్ర అంటేనే -త్యాగ ధనుల చరిత్రఅటవీదేవాదాయ ,ధర్మాదాయ ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని మంత్రి కొండా సురేఖ కొనియాడారు.గురువారం నాడు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయం లో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. .ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని, ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించేతత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా దొరలు, జమిందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధన్నారు. ఆమె స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలనే సంకల్పంతో కోటి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి గుర్తింపునిచ్చిన



రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డి స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు,మెదక్ ఎంఎల్ఏ రోహిత్ రావు,నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి,ఎంఎల్ సి షేరి సుభాష్ రెడ్డి, ఎంఎల్ సి యాదవరెడ్డి,ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ,కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వేశర పురిలో ప్రదోష శాంతి ప్రాయశ్చిత్త హెూమం

**అందోలు, సెప్టెంబరు26 (ప్రజాజ్యోతి):**

శ్రీగిరి శేషాద్రినాథ్ హరిహర మహా క్షేత్రం దుద్యాల ఆశ్రమంలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాద ప్రదోష శాంతి ప్రాయశ్చిత్త హెూమం నిర్వహించారు. వైదిక రత్నం విజయ్ స్వామి గారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ సర్వేశ్వరపురి సంస్థాన్ ఆశ్రమ పీఠాధిపతి స్వామి సర్వేశ్వర శివయోగి పాల్గొని ప్రవచించారు. తిరుమల లడ్డూ కు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత ఉందని, అలాంటి ప్రసాధం అపవిత్రం జరగడం దురదృష్టమం అన్నారు. ధర్మానికి సంబందించి ఏదైనా అసంబద్ధంగా జరిగితే అందరూ స్పందించాలని పిలుపునిచ్చారు. ఈ పుణ్య భూమిలో ఎంతో భక్తి భావనతో స్వీకరించే ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. సనాతన హైందవ ధర్మ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. దర్మం కోసం మాట్లాడలేని వారు ధర్మ పరిరక్షణ కోసం పోరాడే వారికి అండగా నిలబడాలన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించిన తీరును అభినందిస్తూ.. ధర్మ రక్షణ కోసం చేస్తున్న దీక్షకు ప్రజలు మద్దతు తెలుపుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, జరిగిన అపవిత్ర సంఘటనను అందరూ సంఘటితంగా ఖండించాలన్నారు. భారతమాత మన తల్లి లాంటిదని ఈ భారతావనిలో ఇలాంటి మూర?పు పనులు చేయడం చాలా బాధాకరమని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కొరకు యువకులు ముందుకురావాలని ఈ సంధర్భంగా పిలుపునిచ్చారు



# ఐలమ్మ స్ఫూర్తిగా అనగారిన వర్గాలు చైతన్యం కావాలి

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 26 సెప్టెంబర్**

చాకలి ఐలమ్మ ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకొని అనగారిన వర్గాలు చైతన్యం కావాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ అన్నారు.గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి,తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు.మహిళా బిల్లులో ప్రాతినిథ్యం సాధించడంలో ఆమె చేసిన పోరాటాలను గుర్తుచేసుకొని అందరూ కలిసికట్టుగా పనిచేసే సాధించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కుంభం మల్లేష్ గౌడ్,సదుర్ల తిరుపతయ్య,కొత్ర శ్రీనివాసులు,గుర్రం శ్రీనివాసులు,వై.శ్రీనివాసులు, లక్ష్మయ్య,అర్జునయ్య,పాలమూరు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# అమ్మాయిలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 26 సెప్టెంబర్**

అమ్మాయిలు ఆరోగ్యంగా ఉండేందుకు క్రమం తప్పకుండా పౌష్టిక ఆహారం తీసుకోవాలని స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ మహతి,డాక్టర్ శ్రావణి, డాక్టర్ సంధ్య,డాక్టర్ మాధురీలు అన్నారు. గురువారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అమ్మాయిలకు మహిళా సాధికారత విభాగం మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య నిపుణులు డిగ్రీ విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ముఖ్యంగా యుక్త వయసులో ఉండే అమ్మాయిలు పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత అనేది తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు తెలిపారు.క్రమం తప్పకుండా విద్యార్థినిలు ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చుని,ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే వెంటనే దగ్గరలోని వైద్యశాలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారి ఉమాదేవి,అధ్యాపకులు, సిబ్బంది కవిత,ఆశా వర్కర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# పసిబిడ్డ పై 'కొండ'ంత ప్రేమ

-అమ్మ మనస్సును చాటిన మంత్రి



మెదక్ (ప్రజాజ్యోతి )

మంత్రి కొండా సురేఖ పసిపిల్లల పై తనకున్న మమకారాన్ని, ఆప్యాయతానురాగాలను మరోసారి చాటుకున్నారు. మెదక్ జిల్లా అభివృద్ధి పై కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు అక్కడికి వచ్చిన మంత్రి సురేఖ బయట ఓ సీనియర్ మహిళా కానిస్టేబుల్ చేతిలో పసిబిడ్డను చూసి, కాన్వయ్ ఆపి ఆమె దగ్గరకు వెళ్ళారు. ఎండగా వుండటంతో ఆ బాలుడికి మంచినీళ్ళు తాగించి, పసిబిడ్డ తల్లి వివరాలను ఆరా తీశారు. బాబు తల్లి కూడా తనతో పాటు విధులను నిర్వహిస్తున్నారని ఆమె చెప్పటంతో మంత్రి సురేఖ బాబు తల్లి, కానిస్టేబుల్ శ్రీలతను పిలిచి మాట్లాడారు. వారిద్దరినీ తనతో పాటు కాన్వాయ్ లో కలెక్టరేట్ కార్యాలయంలోకి తీసుకుని వెళ్ళారు. పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి ఆ మహిళా కానిస్టేబుల్ పరిస్థితిని వివరించి మరోచోట డ్యూటీ వేయాలని ఆదేశించారు.

# మరో మూడు నెలలు పొడిగింపు

-డిపిఆర్వో కే ఆర్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి )

జిల్లా జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాల పరిమితి మరో మూడు నెలలు పెంచినట్లు మెదక్ డి పి ఆర్ ఓ, కే. రామచందర్ రాజు (కలెక్టర్ ఆదేశాలమేరకు) తెలిపారు. సెప్టెంబర్ 30న గడువు ముగియడంతో అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు కాల పరిమితి పెంచారని ఐ అండ్ పి ఆర్ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు ఆదేశాల జారీ చేశారని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జీవనం సాగాలంటే రాళ్లు కొట్టాల్సిందే

-వడ్డెరుల సమస్యలు తీర్చండి

-కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన వడ్డెర నాయకులు

కొల్చారం(ప్రజాజ్యోతి )సెప్టెంబర్ 26:

వడ్డెరుల సమస్యలు తీర్చాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎత్తిరి మారయ్యతో కొల్చారం మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు జరుపటి రాజు, కలిసి గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరుపటి జైపాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు మారయ్య మాట్లాడుతూ కొల్చారంలో ఫారెస్ట్ అధికారులు వడ్డరులను రాళ్లు కొట్టకుండా అడ్డుకుంటున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. కాగా గ్రామంలోని వడ్డరులు స్థానిక తిరుమలయ్య గుట్ట ప్రాంతంలో తరాలుగా రాయి కొట్టి జీవనం సాగిస్తున్నారన్నారు. ఇటీవల నూతనంగా వచ్చిన బీట్ ఆఫీసర్ వారిని రాళ్లు కొట్టనీయడం లేదని, దీంతో వారి ఉపాధి దెబ్బతింటుందన్నారు , వారి కుటుంబాలు రోడ్డున పడతాయి అన్నారు. వడ్డరులకు రాళ్లు కొట్టడం తప్ప మరో పని రాదని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ విషయమై తాము తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ ను కలువగా సానుకూలంగా స్పందించి, ఈ



సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎత్తరి మారయ్య, కొల్చారం మండల అధ్యక్షుడు జరుపటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది పనితీరు భేష్



-జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

పి హెచ్ సి ని ఆకస్మిక తనికి చేసిన జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సిబ్బంది పనితీరును చూసిన భేష్ అని సంతృప్తి వ్యక్తం చేస్తు ప్రశంసించారు .గురువారం మండల కేంద్రం కొల్చారం లోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. విధినిర్వహణలో సిబ్బంది పనితీరును పరిశీలించారు.సరైన వైద్యం అందుతుందా లేదా అని అక్కడే ఉన్న రోగులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ల్యాబ్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. డి.యం & ఎచ్.ఓ. శ్రీ రామ్ వెంట ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ కుమార్,వైద్య అధికారి : డా కే రమేష్ తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం

-సంగన్న గారి శంకర్ గౌడ్



కొల్చారం (ప్రజాజ్యోతి )

సంగాయిపేట గ్రామానికి చెందిన ఎంబరి విటల్ గుండెపోటు కారణంగా మృతి చెందాడు. కాగా గురువారం వారి కుటుంబాన్ని స్థానిక నాయకులు సంగన్న గారి శంఖర్ గౌడ్ పరామర్శించి వారికి 30 కేజీల బియ్యం మరియు మూడు వేల(3000 )రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా తనవంతు సాయం అందజేస్తానని శంఖర్ గౌడ్ ధైర్యాన్ని నింపారు, ఈ కార్యక్రమంలో సంగన్న గారి ఆగంగౌడ్ , మధుసూదన్ గౌడ్, దర్జీ రాజు, మన్నె రాధాకృష్ణ, పైతర వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన డాక్టర్ ఉజ్వల్ రెడ్డి

-వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన డాక్టర్ ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్, సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్ )

పట్టణములో వీరనారి చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ లోని డాక్టర్ ఉజ్వల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఐలమ్మ గారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి, రజాకార్ల అకృత్యలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. నిజాం అకృత్యలకు ఎందరో పోరాడి 17 సెప్టెంబర్ 1948 న హైదరాబాద్



సంస్థానం కు విముక్తి లభించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ యంపిపిలు, మాజీ యంపిటీసీలు, మాజీ సర్పంచ్లు, అదేవిధంగా యువజన నాయకులు, యన్ యస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 5 గ్యారెంటీలు 10 నెలల్లో అమలు చేశాం

-మెదక్ జిల్లాకు దాదాపు12 వేల కోట్ల నిధులను ఇప్పటికి అందించాం
-చెట్లను పెంచాలి - పర్యావరణాన్ని పరిరక్షించాలి
పేంషన్ కార్డు,డిజిటల్ కార్డుల పంపిణీ త్వరలో
-మెదక్ ను టెంపుల్ , ఏకో టూరిజం హబ్ గా తీర్చి దిద్దాలి
-పంట నష్టం నిధులు త్వరలో మంజూరు
-అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి
-ప్రజల సమస్యలు పరిష్కరించిన అధికారులను ప్రోత్సహించాలి
-మెదక్ జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో అటవీ,దేవాదాయ ,ధర్మాదాయ పర్యాటకశాఖ మంత్రి కొండ సురేఖ

మెదక్ (ప్రజాజ్యోతి )





జిల్లాను అభివృద్ధి దిశగా తీర్చిదిద్దాలని ప్రజా సమస్యల పరిష్కరించెందుకు అధికారులకు ప్రోత్సహించాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ ధర్మాదాయ పర్యాటకశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ స్పష్టం చేశారు.స్థానిక మీద కలెక్టర్ కార్యాలయంలో గురువారం మెదక్ జిల్లా అభివృద్ధి సమీక్ష అటవీ శాఖ, ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, రోడ్లు భవనాల శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అటవీ, దేవాదాయ ధర్మాదాయ పర్యాటకశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ పాల్గొన్నారు..కలెక్టరేట్ ఆవరణలో మంత్రి కొండ సురేఖ తో పలువురు మొక్కలు నాటారు. సమీక్ష అనంతరం మీడియా తో మాట్లాడారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మెదక్ శాసనసభ్యులు మైనం పల్లి రోహిత్ రావు, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అటవీ ,దేవాదాయ, ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పది నెల్లల్లో ఐదు గ్యారంటీలు అమలు చేసామన్నారు. పది నెలలలో మెదక్ జిల్లాకు దాదాపు 12 వేల కోట్ల రూపాయలు వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం అందించామన్నారు. ఇందిరమ్మ రాజ్యం నిర్మించాలని ప్రభుత్వ ఉద్దేశం అని పేర్కొన్నారు. త్వరలో రేషన్, ఆరోగ్య తరహాలో డిజిటల్ కార్డులు అందించాలని ప్రభుత్వ నిర్ణయించిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టూరిజం ను అభివృద్ధి చేస్తామన్నారు. మెదక్ ను టెంపుల్ ఏకో టూరిజం గా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పంట నష్టం నిధులు త్వరలో అందిస్తామన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయించాలని ఆదేశించారు. అనువైన అన్ని స్థలాలలో చెట్లను పెంచి సంరక్షించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. నార్మల్ డెలివరీ లు ప్రభుత్వాసుపత్రిలో జరగాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు ఆగడాలను అరికట్టాలని ఎప్పటికప్పుడు వాటిని తనిఖీ చేయాలన్నారు. నూతన మెడికల్ కాలేజీ రావడం సంతోషమని, ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అన్ని వసతులు కల్పిస్తామన్నారు. ఎక్కడైనా మిగిలిపోయి ఉన్నా అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణ చేయాలన్నారు. ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ ఎంతో గొప్పది అన్నారు. మహాలక్ష్మి పథకంలో గ్యాస్ సిలిండరులు అందరికీ అందాలని, సబ్సిడీ ఎంతమందికి అందుతుందో వివరాలు తెలుసుకున్నారు. త్వరలో రానున్న రోజుల్లో బతుకమ్మ పండుగకు గ్రామాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మలు పెట్టే ప్రదేశంలో పారిశుద్ధం ,చదును చేయడం లాంటి కార్యక్రమాలు చేయాలన్నారు. జీరో కరెంట్ బిల్లు విషయంలో లబ్ధిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందాలన్నారు. నూతనంగా మీటర్ కోసం అప్లై చేసుకున్న వారు కూడా ఈ పథకానికి అర్హులేనని వారు దగ్గర్లో ఉన్న విద్యుత్ అధికారులను సంప్రదించాలన్నారు. ఆర్టీసీ బస్సులు సమయాలను నడవాలని గ్రామాల్లో ప్రజలకు బస్సుల అందుబాటులో ఉండాలన్నారు. ధరణి పెండింగ్ కేసులను పరిష్కరించాలన్నారు.

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ**



ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతులకు కరెంటు వైర్లు, స్తంభాలు, కరెంటు సమస్యలు తీర్చాలని, గ్రామాల్లోకి బస్సులు సరిగా వెళ్లడం లేదని, ఏడుపాయల జాతరలో కు సంబంధించిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయని , ప్రతిష్టాత్మక ఏడుపాయల జాతరకు దేశస్థాయిలో గుర్తింపు తేవాలని, ఏడుపాయల జాతరను 100 కోట్లతో ఎకో టూరిజం స్పాట్గా అభివృద్ధి చేయాలని, జిల్లాను వారసత్వ టూరిజం అభివృద్ధి చేయాలని మంత్రి గారిని కోరారు.

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ**



హరితహారం లో చెట్లను సరిగా పెంచాలని, వడియారం అడవిని టూరిస్ట్ ప్రదేశంగా అభివృద్ధి చేయాలని, నర్సాపూర్ అడవి ప్రాంతంలో కోతులు అడవి దాటకుండా పండ్ల చెట్లను పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఏ చిన్న సమస్య వచ్చినా సంగారెడ్డికి కానీ హైదరాబాద్ కానీ పంపిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ కళాశాలలో ఫీజు రీయింబర్స్మెంట్ రాక విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని తెలిపారు. రైతులకు దాన్యం లోడింగ్ లో సమస్యలు వస్తున్నాయన్నారు. రుణమాఫీ కని రైతులకు న్యాయం చేయాలన్నారు. తండాల్లో గ్రామాల్లో రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు.

**మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ**



మెడికల్ కాలేజ్కు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.పి హెచ్ సి సబ్ సెంటర్లకు వ్యాయాన్ని పెంచాలన్నారు. చేగుంట లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు పంట నష్టం కాకుండా చూడాలని తేమ కొలిచే, మిషన్లను సరిగా పని చేస్తున్నాయో లేదో చూసుకోవాలన్నారు. కోనాపూర్ చేగుంట సొసైటీలపై దృష్టి సారించాలన్నారు.చేగుంట మండలం గొల్లపల్లి సబ్స్టేషన్ 15 రోజుల్లో ప్రారంభోత్సవం కావాలని కోరారు.ధరణిలో పెండింగ్లో ఉన్న కేసులు అన్ని పరిష్కరించాలని మంత్రి గారికి వివరించారు.

**ఎమ్మెల్సీ షేరీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ**



అటవీ ప్రాంతం లో ఉన్న గ్రామాలకు న్యాయం చేయాలని,ధాన్యం కొనుగోలులో సరైన పద్ధతులు పాటించాలని,గన్ని సంచులు,గన్ని సంచులు కుట్టడానికి ఉపయోగించే సూతిలి తాడు ప్రభుత్వమే రైతులకు అందించాలని, దుప్ సింగ్ తండా కు త్వరిత గతిన రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు.ఏడు పాయల మందిరం లో అవకతవకలు నివారణకు రెగ్యులర్ ఇఓ ను నియమించాలని మంత్రిని కోరారు. సభ్యులు అడిగిన సమస్యలు మంత్రిగారు సానుకూలంగా స్పందించారు. ఇంకో 3 నెలలో మళ్ళీ అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించుకుందామన్నారు. సభ్యులు అడిగిన సమస్యలన్నీ మూడు నెలల్లోపు తీర్చాలని అధికారులు ఆదేశించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు అందుకున్న అరుణ



శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్25

శివ్వంపేట మండల కేంద్రం హనుమాన్ నగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు"అరుణ"ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు కు ఎంపికయ్యారు,సోమవారం నాడు వరలక్ష్మి ఫౌండేషన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య దేవోభవ కార్యక్రమంలో ఉత్తమ గురువులను ఘనంగా సత్కరించడం జరిగింది... దీంట్లో భాగంగా అరుణకు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందజేశారు,తోటి ఉపాధ్యాయులు అరుణకు అభినందనలు తెలియజేశారు.

# పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి



బషీరాబాద్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలంలో గురువారం రోజు పలు గ్రామాలలోకి వెళ్లి రైతులు వేసిన పంటలను జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి కుపన్ కోట్ విలేజ్ కి వెళ్లి రైతులు వేసిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది, అదేవిధంగా కాశీంపూర్ గ్రామంలో ఫర్టిలైజర్ షాప్ ను తనిఖీ చేశారు,పలువురు రైతులతో నేరుగా మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ పంటలు వేసుకున్న రైతులు ఆన్లైన్లో పంటలను నమోదు చేసుకోవాలి, రైతులకు మందులు ఇచ్చేటప్పుడు తప్పకుండా రసీదు ఉండాలి, ఎప్పటికప్పుడు రిజిస్టర్ మెంటెనెన్స్ చేసుకోవాలి, నకిలీ విత్తనాలు నకిలీ మందులు రైతులకు ఇచ్చి మోసం చేయొద్దు, ఆ విధంగా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆధార్ కార్డు రేషన్ కార్డ్ కొన్ని మిస్టేక్ ఉన్న వాటిని పంపించడం జరిగింది, త్వరలో ఆ లిస్టు కూడా రావడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో బషీరాబాద్ సూర్య ప్రకాష్, ఏఈఓ విజయ్ కుమార్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఐలమ్మ జయంతి వేడుక

-చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన సబ్ కలెక్టర్



**తాండూర్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి:-**

సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకను తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ తో పాటు పలువురు అధికారులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ రాష్ట్రంలోనే ఓ మహిళా శక్తిగా ఎదిగి తెలంగాణ ప్రాంతానికే ఆదర్శవంతురాలుగా నిలిచారని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది కరణం మాణిక్ రావు తదితరులు ఉన్నారు.

# అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం చేసిన బీవీజీ ఫౌండేషన్



**తాండూర్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి:-**

మృతుల అంత్యక్రియల కోసం రెండు కుటుంబాలకు బివిజి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేశారు. తాండూర్ పట్టణం సుభాష్ నగర్ కు చెందిన పూజారి సుజాత అకాల మరణం చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ బి వి జి పౌండేషన్ బృందం ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. అలాగే పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామానికి చెందిన పంజుగుల హన్మప్ప అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ సార్ మృతుడి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం చేశారు . ఈ కార్యక్రమం లో హన్మప్ప కుమారులు చంద్రప్ప,గోపాల్, తో పాటు అదే గ్రామానికి చెందిన లొంకా వెంకట్,లొంకా రాములు,డీలర్ శ్రీనివాస్, మ్యాతరి రవి పాల్గొన్నారు .

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



-మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో

**చేగుంట ప్రజా జ్యోతి సెప్టెంబర్ 26**

చేగుంట మండల కేంద్రంలో, పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మాజీ ఎంపీపీ, మాసుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, వీరు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ,బహుజన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని వారు, పేర్కొన్నారు ఈ సందర్భంగా రజాక సోదరులతో



కలిసి చేగుంట లోని, చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి కేక్ కట్ చేశారు జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయన్నారు మట్టిలోనే ఐలమ్మ జీవితమే నిదర్శనముగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, అధ్యక్షుడుశంకర్, ఉపాధ్యక్షుడు యాదగిరి, కోశాధికారి రవి, డిష్ రాజు, వల్ప మహేష్, మేకల సతీష్, షాదుల్లా, అంజి, శరత్, సాయిబాబా, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు,

# వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ

-ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన రజక సంఘ నాయకులు

**అందోలు, సెప్టెంబరు26 (ప్రజాజ్యోతి):**

భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘ నాయకులు అన్నారు. అందోలు మండలం కన్సాన్ పల్లిలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రజక సంఘం ఆద్వర్యంలో గురువారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు భూమయ్య ప్రభు లు మాట్లాడుతూ ఈ భూమినాది... పండించిన పంటనాది... తీసుకెళ్లడానికి దొరెవ్వడు... నా ప్రాణం పోయేదాకా పోరాటం ఆపను అంటూ మాటల్ని తూటాలుగా మలుచుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవ అగ్గి చాకలి అయిలమ్మ అంటూ వారి పోరాట పటిమను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అధ్యక్షులు భూమయ్య,



ప్రభు, సంఘసభ్యులు భూమయ్య, నర్సయ్య, సంగయ్య, శివప్ప, పాపయ్య, జగన్, భానుప్రసాద్, దుర్గాప్రసాద్ లు ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు.

# కోతుల బెడద తప్పేనా

-సిద్ధమవుతున్న కోతులు పట్టే వాహనం

-దాత కాంగ్రెస్ నాయకులు పులుమామిడి నవీన్ గుప్తా

**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్25**

శివంపేట మండలంలోని చాల గ్రామాలలో కోతులు పెద్దల పైన పిల్లల పైన దాడులు చేస్తూ చాలా మందిని కరిచిన విషయం తెలిసినదే,పిల్లలు మహిళలు గ్రామాల్లో తిరగడం చాలా ఇబ్బందిగా మారింది, ఈ విషయాన్ని తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా తన సొంత డబ్బులతో కోతులను బంధించడానికి వాహనాన్ని సిద్ధం చేయించారు, వారు మాట్లాడుతూ,,, కోతులతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చూసి మనసు చెల్లించింది అని వారి ఇబ్బందులు తొలగించడానికి కోతులను పట్టి వాహనాన్ని సిద్ధం చేయించానని,దీని వలన కోతులు తగ్గడానికి అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామంలో కోతులను బంధించే సమయంలో, బంధించిన తర్వాత కోతులను అటవీ ప్రాంతానికి తరలించే సమయంలో గ్రామ ప్రజలు యువకులు పూర్తి సహకారం




అందిస్తే,కోతుల నివారణ జరుగుతుందని వారు ఈ సందర్భంగా అన్నారు,

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**-మొక్కజొన్న పంటకు కరెంట్ షాక్ పెట్టడంతో జరిగిన సంఘటన**



**నవాబు పేట్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన వికారాబాద్ మండల పరిధిలోని సిద్దులూరు గ్రామపంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామానికి చెందిన బి నరసింహులు (55) ఇతను వృత్తిరీత్యా వ్యవసాయ కూలీల పని చేసే వారన్నారు. ఇతనికి 20 గుంటల భూమి ఉన్నందున ఆ పొలంపై బ్రతకడం కష్టం కాబట్టి కూలి పనికి నిరంతరం వెళ్తారని తెలిపారు. పూలపల్లి గ్రామానికి చెందిన బురేడు గారి నరసింహారెడ్డి దగ్గర కూలి పని కోసం కొంతకాలంగా వెళుతున్నారని తెలిపారు. పులపల్లి గ్రామానికి చెందిన రైతు బూరెడి గారి నరసింహారెడ్డి యొక్క భూమి సిద్దులు రెవెన్యూకు చెందినది. తన మొక్కజొన్న పంట చేను చుట్టూ పందుల బెడద కోసం విద్యుత్ షాక్ నిర్మించుకోవడం జరిగిందన్నారు. విద్యుత్ షాక్ తో మరణించిన వ్యక్తి గురువారం ఉదయం నుంచి సాయంకాల సమయం వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు పుల్లపల్లి గ్రామానికి చెందిన రైతు పొలం దగ్గరనే ఉండొచ్చని వెళితే విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు. పందుల కోసం మొక్కజొన్న పంట చుట్టూ ఏర్పాటు చేసుకున్న విద్యుత్ షాక్ వైరు తన చేతికి తగలడంతో ఈ సంఘటన జరిగిందని తెలిపారు.

# సి ఎం ఓ లో ముఖ్యమంత్రి తో పాటు మండల నాయకులు



**బొమ్రాస్పేట్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి:**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఘనంగా నివాళులు అర్పించారు. ఐలమ్మ గారి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి గారు జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ వీరనారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సీఎం గారితో పాటు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారు, ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు, బొమ్రాస్పేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ, వెంకటయ్య గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, రామ్ రెడ్డి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి సంఘటనపై సమగ్ర విచారణ జరపాలి

**- విచారణ పేరుతో దళితులపై దాడి చేస్తే సహించేది లేదు**
**-పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదు**
**- ప్రవర్తనలో మార్పు రాకపోతే చర్యలు తప్పవు**
**- న్యాయ పోరాటం చేస్తాం...**
**-మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

ఒక మిస్సింగ్ కేసులో దళితులపై ఎస్సై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన వ్యవహారం. అనంతరం మర్పల్లి పోలీస్ స్టేషన్ ముందు జరిగిన పరిణామాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని పట్లూరు గ్రామానికి చెందిన మర్పల్లి నవీన్ కుమార్ ప్రవీణ్ కుమార్ లపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే విషయమై తెలిసి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఒక మిస్సింగ్ కేసులో మర్పల్లి ప్రవీణ్ కుమార్ నవీన్ కుమార్ లను మర్పల్లి ఎస్సై సురేష్ అదుపులోకి తీసుకొని వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారని పోలీసు తీరులో మార్పు రావలసిన అవసరం ఉందని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించడానికి ప్రజలు పోలీసుల దగ్గరకు వస్తారని వారి సమస్య పరిష్కరించకుండా సమస్యను మరింత జటిలం చేస్తే డిపార్ట్మెంట్ పరువు పోతుందని అన్నారు. మర్పల్లి రాములు అనే వ్యక్తి మిస్సింగ్ అయ్యారని ఈ విషయమై మర్పల్లి పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని అన్నారు. ఇదే క్రమంలో పట్లూరు గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తి శవం లభించిందని దీనికి దళిత యువకులను బాధ్యులను చేస్తూ థర్డ్ డిగ్రీ ప్రయోగించడం ఏమిటని ప్రశ్నించారు. పోలీసుల దెబ్బలకు తట్టుకోలేక ఒక దళిత యువకుడు పరారీ అయి మాజీ జెడ్పిటిసి మధు ఇంట్లోకి వెళితే పోలీసులు ఎస్సై వెంబడించి ఆయన ఇల్లు సోదా చేయడం బెడ్ రూమ్ లోకి వరకు వెళ్లడం దారుణమైన విషయమని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తి తాలూకు తెలియకుండానే పోలీసులు అతి ఉత్సవం ప్రదర్శించి దళితులను వేధించడం మంచి పద్ధతి కాదని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తి శవం ఆడ మగ అని డీఎన్ఏ రిపోర్టులో తేలకుండానే పోలీసులు వారికి వారే ఒక అవగాహనకు వచ్చి విచారణ పేరుతో వేధింపులకు పాల్పడడం సరికాదని అన్నారు. డీఎన్ఏ రిపోర్ట్ అనంతరం దళిత కుటుంబ సభ్యులు తప్పు చేస్తే వారిపై చర్యలు తీసుకోవచ్చని తమకు ఎలాంటి అభ్యంతరం లేదని పోలీసులకు మద్దతు ఇస్తామని అన్నారు. కానీ ఎలాంటి ఆధారాలు లేకుండా అకారణంగా వేధింపులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం మర్పల్లి పోలీస్ స్టేషన్ ముందు ఉద్రిక్త పరిస్థితులకు పోలీసులు కారణమయ్యారని అన్నారు. మర్పల్లి లో జరిగిన సంఘటన పట్లూరులో జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని ఐజి వికారాబాద్ ఎస్పీని కోరినట్లు తెలియజేశారు. పోలీస్ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారని జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరుగుతుందని నివేదిక అనంతరం బాధ్యులైన వారిపై చర్యలు ఉంటాయని అన్నారు. బాధితులను స్థానిక డిఎస్పి సీఐలకు ఫిర్యాదు చేస్తే విచారణ జరిపిస్తామని వారు హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ దళిత యువకులను హత్య కేసులో ఇరికించే ప్రయత్నం పోలీసులు చేశారని అన్నారు. బలవంతంగా వారిని ఒప్పించే ప్రయత్నం జరిగిందని అన్నారు. ఈ సంస్కృతి పోలీసులకు మంచిది కాదని అన్నారు. అధికారం ఉంది కదా అని బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు వేస్తే సహించేది లేదని కోర్టులో న్యాయపోరాటం చేస్తామని అక్కడ తప్పు చేసిన పోలీసులపై ఈ చర్యలు తప్పవని హెచ్చరించారు. తప్పు చేసిన ఐఏఎస్ ఐపీఎస్ అడిషనల్ ఎస్పీ లే సస్పెండ్ అవుతున్నారని అలాంటిది తప్పు చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవడం పెద్ద సమస్య కాదని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు వేసిన వేధింపులకు గురిచేసిన సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మధుకర్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నాయక్ గౌడ్, అశోక్, వేణుగోపాల్ రెడ్డి, రాచ్చన్న తదితరులు పాల్గొన్నారు.




# వేధించడమే ఆ ఎస్ ఐ నైజం

**- వివిధ గ్రామాల నుంచి ఫిర్యాదుల వెల్లువ**
**ఐ జి ఎస్పీకి చరవాణిలో మాజీ మంత్రి సబిత ఫిర్యాదు**
**- ఎస్సీ ఎస్టీ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేయనున్న బాధితులు**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబరు 26 (ప్రజా జ్యోతి):**

అమాయకులను వేధించడం ఆ ఎస్ ఐ కి నైజంగా మారింది. ఫిర్యాదుదారునికి న్యాయం చేయడం పోయి వేధించడం బెదిరించడం వంటి చర్యలకు పాల్పడడం దినచర్య అయింది. ఈ విషయమై తమ గోడును వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు మాజీ మంత్రి సబితఇంద్రారెడ్డి ముందు వెళ్లబోసుకున్నారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. భూచన్ పల్లి గ్రామానికి చెందిన అయిదుగురు వ్యక్తులకు పై మర్పల్లి ఎస్సై సురేష్ అకారణంగా వేధింపులకు పాల్పడి కొట్టారని బి ఆర్ ఎస్ యువజన సంఘం నాయకులు మధు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ విషయమే తాము ప్రశ్నిస్తే ఎస్సై బెదిరిస్తున్నారని వివరించారు. దార్గుల పల్లి మాజీ సర్పంచ్ మల్లయ్య తమకు జరిగిన విషయమై ఫిర్యాదు చేస్తే పోలీస్ స్టేషన్ ముందు మాజీ సర్పంచ్ ని కాంగ్రెస్ కార్యకర్తలు కొందరు బెదిరిస్తే పరీక్షంగా ఎస్సై వారికి మద్దతు ఇచ్చాడని తమ ఫిర్యాదును పరిగణలోకి తీసుకోలేదని తెలియజేశారు. కొంషేట్ పల్లి గ్రామానికి



చెందిన కాశయ్య అనే వ్యక్తిపై ఒక వ్యక్తి కత్తితో దాడి చేయడానికి ప్రయత్నిస్తే ఆధారాలని ఎస్ఐ ముందు పెట్టి సిసి ఫుటేజీలు అందజేసిన తమ ఫిర్యాదు తీసుకోలేదని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయక్ గౌడ్ అన్నారు. ఇలా వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు కొందరు నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ విషయమై ఎస్సై పై ఎస్సీ ఎస్టీ. మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఐజి ఎస్పీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని అన్నారు. గ్రామాల వారీగా వివరాలు సేకరించి ఫిర్యాదు తయారు చేయాలని బాధితులతో రావాలని మాజీ మంత్రి సబితా రెడ్డి వారికి సూచించారు.

# సంపూర్ణ రైతు రుణమాఫీ చేయని రేవంత్ రాజీనామా చేయాలి






- హరీష్ రావును రాజీనామా చేయాలని అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదు
- రుణమాఫీ చేయాలని అడిగితే రైతులను అరెస్టు చేస్తారా..
- భీమా సొమ్ము అందక రైతుల ఇక్కట్లు
- స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చేవరకు రుణమాఫీ పూర్తికాదు
- మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని దేవుళ్ళపై ఒట్టేసి సంపూర్ణ రుణమాఫీ చేయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మర్పల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె పై విధంగా వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు మాట ఇచ్చారని రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ అమలు చేసిందని, మాటకు కట్టుబడి ఎమ్మెల్యే మాజీమంత్రి హరీష్ రావు రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా రుణమాఫీ చేయని కారణంగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామా చేయాలని అడిగే నైతిక హక్కు ఆమె విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ళపై ఒట్టేశారని ఆ ఒట్టును గట్టున పెట్టి సంపూర్ణ రుణమాఫీ చేయని ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ జరగలేదని ప్రజాభవన్ లో దరఖాస్తు చేయడానికి వెళ్ళిన నవాబ్ పేట మండలం నారే గూడెంకు చెందిన వృద్ధ రైతులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం హేయమైన చర్య అని అన్నారు. రైతులపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రైతు రుణమాఫీ కోసం 41 వేల కోట్ల రూపాయల అవసరం ఉంటుందని ముందుగా చెప్పారని తర్వాత క్యాబినెట్ సమావేశంలో 31 వేల కోట్ల అవసరం ఉందని అన్నారు. కానీ అసెంబ్లీ సమావేశాలు వచ్చేసరికి 26 వేల కోట్లు అవసరం ఉంటుందని అంచనా వేశారు. తీరా రుణమాఫీకి వచ్చేసరికి 17 వేల కోట్లకు తగ్గించి రుణమాఫీ చేశారని చెప్పుకొచ్చారు. రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ దేవుడెరుగు కానీ సన్న చిన్న కారు రైతులకు సంబంధించిన ఎనిమిది వేల తొమ్మిది వేల రూపాయల రుణమాఫీ కూడా ఇప్పటికి సరిగ్గా జరగలేదని అన్నారు. రైతు రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ రైతులు చెప్పులు అరిగేలా తిరుగుతున్న వారి సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. రేషన్ కార్డ్ బ్యాంకు అకౌంట్ ఆధార్ కార్డు లింక్ డేటా సరిగ్గా లేదని అధికారులు ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా దాటా వేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సకాలంలో పంట రుణాలు రైతుల ఖాతాలో జమ చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా పేరుతో పథకం తెచ్చారని ఎకరానికి 15వేల రూపాయలు కౌలు రైతుకు 12 వేల రూపాయలు పంట రుణం కింద రైతులకు అందజేస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు నిధుల విడుదల చేయలేదని విమర్శించారు. కౌలు రైతుకు 12 వేల పంట రుణం చెల్లిస్తే పట్టేదారు కౌలు రైతు రాజీ చేసుకొని పంట రుణం పొందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని ఇది సాధ్యమయ్యే పనేనా సీఎం గారు అంటూ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. రైతు బీమా పథకం దేవుడు ఎరుగని ప్రభుత్వం రైతు బీమా పాలసీ సొమ్ము చెల్లించకపోవడంతో చనిపోయిన రైతు కుటుంబానికి రైతు భీమా సొమ్ము అందడం లేదని విమర్శించారు. తమ ప్రభుత్వం హాయంలో రైతు బీమా సొమ్ము కోసం 204 కోట్ల భీమా సొమ్ము కింద అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ జమ చేశారని రైతు చనిపోగానే వారి కుటుంబానికి 5 లక్షల చొప్పున బీమా సొమ్ము అందిందని అన్నారు. రైతుల పండించిన పంటకు బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వ హామీ ఇచ్చిందని ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ చెల్లిస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేని అసమర్థత ప్రభుత్వం అని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు చేయకపోవడంతో ప్రజల సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే వారిని కొట్టండి తిట్టండి అనే సంస్కృతి కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలు చేస్తున్నారని విమర్శించారు.

# మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ

**-అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగంపల్లి ఐలయ్య**

**హుస్నాబాద్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని గురువారం అక్కన్నపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ, బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని అన్నారు. తెలంగాణ మట్టిలోనే పోరాటతత్వముందని చెప్పడానికి ఐలమ్మ జీవితమే నిదర్శనముగా నిలిచిందన్నారు. ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను మన ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ సబ్బండ వర్గాల త్యాగాలను ప్రజలు స్మరించుకునేలా నిర్వహించడం జరిగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాండ్రాల దాము, లింగంపల్లి సారయ్య, బందారం రాజయ్య, బందారం శ్రీనివాస్, అనిల్, పచిమట్ల శ్రీకాంత్ గౌడ్, దాసరి మధు, గంగారం, అనిల్, పంగ రాకేష్, తంగనపల్లి పరుశరాములు, కనకయ్య, తంగనపల్లి శ్రీనివాస్, జంగపల్లి మదేల్, మహేందర్, వంగపలి రాజు, సమ్మయ్య, మేడిచెలిమి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఘటన పోరాటానికి స్ఫూర్తి చిట్యాల సాకలి ఐలమ్మ

**-బిడిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

**-బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**

**రాయపోల్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి**




అణిచివేతకు గురైన బలహీన వర్గాల తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటనా పోరాటానికి ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని 129 వ జయంతి సందర్భంగా గురువారం ప్రజ్ఞాపూర్ లో దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సామాజిక, సాంస్కృతిక, అస్తిత్వ ఉద్యమంలో, స్వయం పాలన కోసం కొనసాగిన పోరాటంలో, పెద్ద ఎత్తున బహుజనులు భాగస్వామ్యం కావడం వెనక నాటి వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదన్నారు. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించి వారి జయంతిని అధికారంగా నిర్వహించి అమలుచేయాలన్నారు. బలహీన వర్గాలు, నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయడమే ఐలమ్మకు మనమర్పించే ఘన నివాళి అన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి కార్యక్రమం



**హుస్నాబాద్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

మహమ్మదాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో చాకలి ఐలమ్మ 129వ జయంతిని మహమ్మదాపూర్ మడేలేశ్వర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు సంఘ శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మను బడుగు బలహీన వర్గాలు స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకు నడవాలని అన్నారు. హైదరాబాదులోని మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం సిద్దిపేట జిల్లా తరఫున ప్రత్యేకమైన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. చిట్యాల ఐలమ్మ మనమరాలుకు మహిళా కమిషనర్ లో సభ్యురాలు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జిల్లాలో నియోజకవర్గాలలో ఉన్న నామినేడు పదవులలో చైర్మన్లుగా, డైరెక్టర్లుగా నియమిస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మడేలేశ్వర రజక సంఘం గౌరవ అధ్యక్షులు సంఘ రాజయ్య అధ్యక్షులు సంగారాజు, కొమురయ్య, వెంకటేష్, రమేష్, రాజు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈకెవైసి సాకుతో పేదల రేషన్ కార్డులు తోలగించోద్దు

-ఈకెవైసి చేసుకునేందుకు ప్రభుత్వం గడువు ఇవ్వాలి
-కొత్త రేషన్ కార్డులు,అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులు వెంటనే ఇవ్వాలి
-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ డిమాండ్

హుస్నాబాద్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):

ఈకెవైసి చేయించుకోలేదనే సాకుతో పేదలకు చెందిన రేషన్ కార్డులను తెలంగాణ రాష్ట్రంలో దాదాపు15 లక్షల తెల్ల రేషన్ కార్డులు రద్దు చేయాలనే ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచన చేసి ఈకెవైసి చేసుకునేందుకు నెల రోజుల పాటు గడువు ఇవ్వాలే తప్ప రద్దు చేయాడం మానుకోని అనర్హులకు తెల్లరేషన్ కార్డులు ఉన్నట్లయితే వాటిని సమగ్రంగా విచారణ జరిపించి రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ ప్రతి కుటుంబానికి 35 కిలోల బియ్యం ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. కెసిఆర్ పదేండ్ల పాలనలో ఒక్క కుటుంబానికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని బిఆర్ఎస్ ను విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనాటి ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2004 లో ఏర్పాడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన రేషన్ కార్డులే తప్ప ఇప్పటికి ఇవ్వలేదని అన్నారు. పేద ప్రజలకు ఉమ్మడి కుటుంబం నుండి వివాహంమై కుటుంబాలుగా ఏర్పాడి బడి ఈడు పిల్లలైనప్పటికి నేటి వరకు కూడా పేదప్రజలకు ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల తెలంగాణలో లక్షలాది మంది ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పేద ప్రజలందరికీ తెల్ల రేషన్ కార్డులు, దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలను ఆదుకునేందుకు అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులు మంజూరు కొసం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

# మండల విద్యాధికారిగా పద్మయ్య



కోహెడ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)

మండలంలోని బస్వాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాళ్లబండి పద్మయ్యకు కోహెడ మండల విద్యాశాఖాధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. గురువారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవోగా పద్మయ్య బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని పాఠశాలల స్థితిగతులను పరిశీలించి మంచి విద్యను అందించడంలో తన వంతు పాత్ర పోషిస్తానని పద్మయ్య వివరించారు. విద్యావేత్తగా నియమితులైన పద్మయ్యను, కోహెడ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మహమూద్, బుడుగు రాజేందర్, మహేందర్ రెడ్డి, ఓదెలు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఈ ఒక్క పని చేస్తే చాలు దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్ రేవంత్ రెడ్డి

-తెలంగాణ ఉద్యమం జరిగిందే నీళ్ల కోసం
-ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుంటే మనం దేశంలోనే మనం నంబర్ వన్!
-ఏ వృత్తిలోనైనా క్షేత్ర స్థాయిలో అనుభవం ఉన్నవాళ్లే రాణిస్తారు
-ఇది ఉద్యోగం కాదు.మీకొక భావోద్వేగం.

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి



తెలంగాణ ఉద్యమం జరిగిందే నీళ్ల కోసమని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుంటే మనం దేశంలోనే నంబర్ వన్‌గా నిలుస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. నీళ్లు మన సంస్కృతిలో భాగస్వామ్యమని అలాంటి శాఖకు మీరు (ఏఈఈలు) ప్రతినిధులుగా నియామకమవుతున్నారని చెప్పారు. ఇది మీకు ఉద్యోగం కాదని మీకు ఒక భావోద్వేగమని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లి పాఠాలు నేర్వాలని సూచించారు. హైదరాబాద్‌లో ఏఈఈ ఉద్యోగ అభ్యర్థులకు గురువారం నియామక పత్రాల అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై తీవ్ర విమర్శలు చేశారు. లక్ష కోట్లు ఖర్చు చేశారు కానీ లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వలేకపోయారని విమర్శించారు. 'కాళేశ్వరం విషయంలో అందరిపై చర్యలు తీసుకుంటే జల వనరుల శాఖ ఉండదు. చర్యలు తీసుకోకపోతే చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తుంది' అని వివరించారు. ఈఈ చెప్పారని ఒకరు, ఎస్ఈ చెప్పారని ఇంకొకరు, ఇలా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారని తెలిపారు. రాజకీయ నాయకులు తీసుకునే తప్పుడు నిర్ణయాలను అమలు చేయకుండా ఉంటే ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నమయ్యేవి కాదని పేర్కొన్నారు. నీళ్లు, నియామకాల ఆకాంక్షల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఇది మీకు ఉద్యోగం కాదు ఇది మీకు ఒక భావోద్వేగం. తెలంగాణ ప్రజల భావోద్వేగం నీళ్లతో ముడిపడి ఉంది. వారి భావోద్వేగాలకు అనుగుణంగా నీళ్లను ఒడిసిపట్టి ప్రజలకు అందించాల్సిన బాధ్యత మీపై ఉంది. ఏ వృత్తిలోనైనా క్షేత్ర స్థాయిలో అనుభవం ఉన్నవాళ్లే రాణిస్తారు. రాజకీయాల్లోనూ క్షేత్ర స్థాయి నుంచి వచ్చిన వారే ఎక్కువ రాణిస్తారు' అని ఏఈఈలకు రేవంత్ రెడ్డి సూచించారు. 'పీవీ నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి, నీలం సంజీవ రెడ్డి లాంటి వారు సర్పంచ్ స్థాయి నుంచి ముఖ్యమంత్రులు, ప్రధానులుగా ఎదిగారు' అని గుర్తు చేశారు. గతంలో ఇంజనీర్లు ఉదయం 5 గంటలకే క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లేవారు. ఫీల్డ్ విజిట్ చేశాకే నివేదికలు రాసే వారు. కానీ ఈ మధ్య క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లే వారు తగ్గిపోయారు. మేం అధికారంలోకి వచ్చాక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఆదేశించాం. కాళేశ్వరంలాంటి ప్రాజెక్టులకు రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తే కట్టడం కూలడం రెండూ జరిగాయి' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'దీనికి ఎవరిని బాధ్యులను చేయాలో మీరే చెప్పాలి. అధికారులనా? రాజకీయ నాయకులనా?' అని ప్రశ్నించారు. 'మీ మోడల్ స్టడీకి కాళేశ్వరమే సరైన ఉదాహరణ. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి' అని రేవంత్ రెడ్డి సూచించారు. పదేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం ఏమిటో గమనించాలని చెప్పారు. రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేసినా తెలంగాణలో ప్రాజెక్టులు పూర్తి కాలేదని తెలిపారు. 'తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో నీళ్లు అత్యంత కీలకం. ప్రాజెక్టుల పూర్తికి క్షేత్రస్థాయిలో పని చేయాలి. రికమెండేషన్‌తో వచ్చే వారికి సుదూర ప్రాంతాల్లో పోస్టింగ్ ఇచ్చి శిక్ష ఇవ్వండి. పని మీద శ్రద్ధ పెట్టండి పోస్టింగ్ ల మీద కాదు' సూచించారు. 'అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేస్తే తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలబడుతుంది. క్షేత్రస్థాయిలో పని చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించండి' అని రేవంత్ రెడ్డి కోరారు.

# ఇళ్లను కూలిస్తే సీఎం రేవంత్ ఇంటి ముందు ధర్నా చేస్తాం

-హైదరాబాద్ రామంతపూర్ ఏరియా లో ఉద్రిక్తత.
-రాజేంద్రనగర్, గండిపేట పరిధిలోని ప్రాంతాల్లోనిర్మాణాలమార్కింగ్

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి



రాజేంద్రనగర్, గండిపేట పరిధిలోని ప్రాంతాల్లో, మూసీ పరివాహక ప్రాంతంలోని అక్రమ నిర్మాణాలను మార్కింగ్ చేస్తున్నారు గండిపేట రెవెన్యూ సిబ్బంది. హైదరాబాద్ రామంతపూర్ లో ఉద్రిక్తత నెలకొంది. తమ ఇళ్లను కూల్చవద్దని స్థానిక మహిళలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లను కూల్చుకోవడానికేనా ప్రభుత్వానికి ఓట్లు వేసింది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇళ్లను కూలిస్తే సీఎం రేవంత్ ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు రామంతపూర్ మహిళలు. మరోవైపు మూసీ పరివాహక ప్రాంతాలను పరిశీలించారు ఉప్పల్ ఎమ్మార్వో. చైతన్యపురి డివిజన్ లోని సత్యనగర్ లోని కట్టడాలను పరిశీలించేందుకు రావడంతో స్థానికులు నిరసనకు దిగారు. రాజేంద్రనగర్, గండిపేట పరిధిలోని గంధంగూడ, బైరాగిగూడ ప్రాంతాల్లోనూ, మూసీ పరివాహక ప్రాంతంలోని అక్రమ నిర్మాణాలను మార్కింగ్ చేస్తున్నారు గండిపేట రెవెన్యూ సిబ్బంది. మూసీ రివర్ బెడ్ లో ఉన్న నిర్మాణాలను రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు. వాటిని మార్క్ చేస్తున్నారు.ఉదయమే ప్రారంభించిన ఈ సర్వేకు సంబంధించి అనేక ప్రాంతాల్లో నిరసనలు వ్యక్తమవుతున్న పరిస్థితి ఉంది. ప్రధానంగా రామంతపూర్, నాగోల్ చైతన్యపురి ప్రాంతంలో ఉండే సత్యనగర్ ఏరియాలోని కాలనీ వాసుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వస్తోంది. అక్కడ ఉండే జైనప్రియ అపార్ట్ మెంట్ వాసులు తమ నివాసం ఎక్కడ కూడా మూసీలో లేదని, ఐనా ఎందుకు మార్క్ చేస్తున్నారు అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కడే పరిసర ప్రాంతాల్లో ఉండే మరికొన్ని ఇళ్లకు కూడా మార్కింగ్ చేయడంపై అక్కడి నివాసితులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో నిర్మాణాలు చాలా హైట్ లో ఉంటాయి. మూసీ నది గర్భంలో లేవు. మరి ఎందుకు వీటికి మార్క్ చేస్తున్నారు అనేది ప్రశ్నగా మారిందంటున్నారు స్థానికులు. ప్రధానంగా చాదర్ ఘాట్ ప్రాంతంలో మొత్తం ఇళ్లు మూసీ రివర్ బెడ్ లో ఉన్నాయి. అయినప్పటికి అక్కడ కొన్నింటికి మాత్రమే అధికారులు మార్క్ చేశారని స్థానికులు అంటున్నారు. ఈ ప్రాంతం మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా పరిధిలోకి వస్తుందని, మొత్తం 332 నిర్మాణాలు రివర్ బెడ్ లో ఉన్నట్లు చెప్పారు.కానీ ఉప్పల్ మండలంలోనే దాదాపుగా 200 నిర్మాణాలు ఉన్నట్లుగా గుర్తించారు అధికారులు. వాటన్నింటిని కాకుండా పక్కన ఉన్న నిర్మాణాలకు కూడా మార్కింగ్ చేయడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడేం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గందరగోళం సృష్టించకుండా మూసీ నదికి ఎంతవరకు అవసరమో అంతవరకు నిర్మాణాలను కూల్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మంచినీటి సహాయకుడు కార్యక్రమంలో వాటర్ మెన్ లకు శిక్షణ





**- మంచి నీటి సమస్య తలెత్తకుండా ఉండడమే కార్యక్రమ ఉద్దేశం**

**- వాటర్ మెన్ లకు మంచినీటి సహాయకుడుగా ధ్రువపత్రాలు అందజేత**

**యాదారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):**

మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "మంచినీటి సహాయకుడు" కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయా గ్రామాల్లో సిఈ చంద్రమౌళి, ఎంపీడీఓ నరేందర్ రెడ్డి పర్యవేక్షణలో ఆయా గ్రామాల్లోని మంచినీరు సరఫరా చేసే వాటర్ మెన్ లకు శిక్షణను ఇచ్చారు. శిక్షణలో భాగంగా మిషన్ భగీరథ పైపులైన్ల మరమ్మతుల విషయమై వాటర్ మెన్ లకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో వీలైనంతగా పైపులైన్లను క్రమం తప్పకుండా పరిశీలించుకోవడంతో పాటు పైపులైన్ల లీకేజీల్లో చిన్న చిన్న సమస్యలు ఉత్పన్నమైతే వాటికి వెంటనే మరమ్మతులు నిర్వహించాలన్నారు. ప్రాముఖ్యంగా గ్రామాల్లో మంచి నీటి సమస్య తలెత్తకుండా ఉండాలన్నదే మంచినీటి సహాయకుడు కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని చిన్న చిన్న సమస్యలు తలెత్తినప్పుడు సహాయకులే మరమ్మతులు నిర్వహించుకోవాలన్నారు. అనంతరం శిక్షణ కార్యక్రమంలో ప్రతి గ్రామం నుంచి పాల్గొన్న వాటర్ మెన్ లకు గ్రామ మంచినీటి సహాయకుడుగా ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఈ ఆంజనేయులు, ఈఈ రాజేశ్వరరావు, డిఈఈలు రాజు, వినయ్, ఏఈఈలు సుభాష్, ప్రణయ్ ఇతర అధికారులతో పాటు వాటర్ మెన్ లు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలి





**-ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ పావని జంగయ్య యాదవ్**

**ఘట్కేసర్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**

స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ పావని జంగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవా-2024 కార్యక్రమంలో భాగంగా గురువారం మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఈడబ్ల్యుఎస్ కాలనీ సర్కిల్ దగ్గర ఉన్నటువంటి చెత్త పాయింట్ ను చైర్మన్ పావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజలు ఇంట్లో కూడా తడి పొడి చెత్తను వేరు చేసి కేవలం చెత్త సేకరించె వాహనంలోనే చెత్త వేయాలని సూచించారు. అలాగే ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలు పరిశుభ్రత పాటించాలని సూచించారు. మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. అదేవిధంగా దుకాణదారులకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంపూర్ణ సహకారంతో జరుగుతున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలబడాలని వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బర్ల శశికళ దేవేందర్, కడుపోల్ల మల్లేష్, కొత్తడి రవీందర్, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ రాధాకృష్ణ, ఈడబ్ల్యుఎస్ కాలనీ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సార శ్రీనివాస్ గౌడ్, శివరాత్రి సురేష్, పిట్ల విజయ్ ముదిరాజ్, మేకల సునీల్, నజీర్, యోగేష్, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అస్సాం ముఖ్య మంత్రి హేమంత్ బిస్వా శర్మను కలిసిన చిల్కానగర్ కార్పొరేటర్

**-బన్నాల గీతా ప్రవీణ్**

**ఉప్పల్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

జిహెచ్ఎంసి అధ్యాయన యాత్రలో భాగంగా అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వా శర్మ ని కలిసిన చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల జిహెచ్ఎంసి కార్పొరేటర్ల అధ్యయన యాత్రలో భాగంగా ఈ రోజు అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వా శర్మ తో గౌహతి లోని వారి క్యాంపు కార్యాలయం లో చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మరియు సహచర కార్పొరేటర్లు అర్చన ,సునీత ,మీనా మొదలగువారితో రిని కలిసి మున్సిపాలిటీ లోని నగర పరిశీలన మరియు అభివృద్ధి పనులు వారి ప్రణాళిక విషయలు పై



అధ్యయనం చేయడం మరియు చర్చించడం జరిగింది.

# ఎమ్మెల్సీ దంపతులకు ముత్యాల తలంబ్రాలు అందజేసిన

**-సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు**

**-25 సంవత్సరాల రామకోటి నిస్వార్థ సేవ అమోఘమని**

**-ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి**

**రాయపోల్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి**



ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి దంపతులకు గురువారం భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలు స్వామి వారి శేషవస్త్రాలను అందజేశారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ భద్రాచల ముత్యాల తలంబ్రాలు అందుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలమో అన్నారు. భద్రాచలం సీతారాముల కళ్యాణానికి మా వంతు కూడ ఒడ్లను ఒలిచి రామకోటి రామరాజుకు అందించామన్నారు. తిరిగి ఆ రామకోటి రామరాజు ద్వారానే ముత్యాల తలంబ్రాలు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. మరో భక్త రామదాసుగా గుర్తించిన భద్రాచలం దేవస్థానం వారు 100కిలోల ముత్యాల తలంబ్రాలు రామకోటి సంస్థకు అందజేయడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు. లక్షల మందికి అందజేయడం మామూలు విషయం కాదన్నారు. రామకోటి రామరాజు గారు గత 25 సంవత్సరాల నుండి చేస్తున్న నిస్వార్థ రామభక్తి అమోఘం అన్నారు.

# మండల విద్యాశాఖ అధికారిగా కిష్టయ్య బాధ్యతల స్వీకరణ



**చేర్యాల (ప్రజాజ్యోతి):**

చేర్యాల మండల విద్యాశాఖ అధికారిగా మండలంలోని పెద్దరాజుపేట పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కిష్టయ్య నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన బాధ్యత నిర్వహణలో ఉన్న తత్వాన్ని, అనుభవాన్ని గుర్తించి తనకు పదోన్నతి ఇచ్చినందుకు పై అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.